వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
బుధవారం, నవంబరు 5, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## మహారాష్ట్రలో స్థానిక ఎన్నికల సన్నాహాలు ప్రారంభం



ముంబై, నవంబర్ 4 : మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు తెరలేచింది. రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం 246 మున్సిపల్ కౌన్సిల్‌లు మరియు మున్సిపల్ పంచాయతీలకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం జనవరి నెలలోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. దీనిలో భాగంగా డిసెంబర్ 2న ఓటింగ్ జరగనుండగా, తదుపరి రోజు అంటే డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టబడనుంది.

## ఇది పాలనా? లేక దౌర్జన్య శాసనా?: కేటీఆర్

**జూబ్లీహిల్స్ ప్రచారంలో కాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శ**

**విద్యార్థుల భవిష్యత్తును చీకటిలోకి నెట్టిందని ఆరోపణ**

**ఉద్యోగులు, పెన్షనర్లపై ఆంక్షలు ప్రజా వ్యతిరేకమని వ్యాఖ్య**

**కేసీఆర్ పాలనలో నగరం అభివృద్ధిని గుర్తుచేసిన కేటీఆర్**

**కాంగ్రెస్ వాగ్దానాలన్నీ మోసం చేశాయన్న ఆరోపణ**



హైదరాబాద్, నవంబర్ 5, 2025 : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలను ఉద్దేశించి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. సోమాజిగూడలో పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ, "వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిలిపివేసింది" అని ఆరోపించారు. ఫీజు బకాయిలను చెల్లించకుండా, విజిలెన్స్ దాడులతో కళాశాలలను బెదిరించడం యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని అన్నారు. "విద్యపై దాడి చేయడం అభివృద్ధి వైపు తీసుకెళ్లదు" అని

(మిగతా 2వ పేజీలో)



## హైదరాబాద్ భవిష్యత్ కోసం బీజేపీకి ఓటెయ్యండి

**వెంగళరావునగర్ రోడ్‌షోలో కిషన్‌రెడ్డి**

**బీఆర్ఎస్, కాంగ్రెస్ మజ్లిస్‌తో చేతులు కలిపాయని విమర్శ**

**మతరాజకీయాలు నగరానికి హానికరమని వ్యాఖ్యానన**

**హిందువులు ఐక్యతగా నిలవాలని పిలుపు**

**అభివృద్ధికి బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థన**

హైదరాబాద్, నవంబర్ 5, 2025 జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు కేవలం ఒక నియోజకవర్గానికే కాకుండా, హైదరాబాద్ రక్షణకు సంబంధించిన పోరాటమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి వెంగళరావునగర్ ప్రాంతంలో జరిగిన రోడ్‌షోలో ఆయన పాల్గొని ఓపెన్‌టాప్ వాహనంపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారాన్ని మజ్లిస్ మద్దతుతో కొనసాగించిందని, ఇప్పుడు కాంగ్రెస్ అదే దారిలో నడుస్తోందని ఆయన ఆరోపించారు. "హైదరాబాద్‌లో మంత్రి పదవి ఎవరికివ్వాలో, టికెట్ ఎవరికిచ్చాలో దారుసలాంలోనే నిర్ణయం అవుతోంది. ఈ పరిస్థితి మన రాష్ట్రానికి అవసరమా?" అని ప్రశ్నించారు. నాటి నుంచి మజ్లిస్ పార్టీ నగరంపై ఆధిపత్యం సాధించిందని, పాతబస్తీలో హిందువుల కాలనీలు తొలగించేందుకు బెదిరింపులు, దాడులు జరిగాయని ఆయన పేర్కొన్నారు. "మతకల్లోలాలు రేపి

(మిగతా 2వ పేజీలో)

## బీఆర్ఎస్, బీజేపీ మధ్య
# చీకటి ఒప్పందం



**కాళేశ్వరం దర్యాప్తుపై కేంద్రాన్ని నిలదీసిన రేవంత్**

**ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్ అరెస్టు కోరిన సీఎం**

**బీజేపీ, బీఆర్ఎస్ మధ్య గోప్య ఒప్పందం ఉందని ఆరోపణ**

**బీఆర్ఎస్ ఓటు కమలానికి మద్దతే..**

**మహిళా సెంటిమెంట్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శ**

**జూబ్లీహిల్స్ పేదలకు రేవంత్ ఇళ్ల హామీ**

హైదరాబాద్, నవంబర్ 5, 2025 : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార సభల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కేసులో ఈ నెల 11లోపు సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. ఫార్ములా-ఈ రేస్ దర్యాప్తులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి ఇవ్వాలి" అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. కాళేశ్వరం, ఫార్ములా-ఈ వ్యవహారాల్లో బీజేపీ కేసీఆర్, కేటీఆర్‌లను కాపాడుతోందని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో షేక్‌పేట్, రహమత్‌నగర్ ప్రాంతాల్లో జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతూ, "బీఆర్ఎస్, బీజేపీ మధ్య చీకటి ఒప్పందం స్పష్టంగా కనిపిస్తోంది. సీబీఐకి కేసు అప్పగించినా మూడు నెలలైనా ఎఫ్ఐఆర్ రాలేదు. అనుమతి కోరినా ఫలితం లేదు" అన్నారు. "బీఆర్ఎస్‌కు ఓటు వేయడం అంటే

(మిగతా 2వ పేజీలో)

## రియల్ ఎస్టేట్ దాహమే చేవెళ్ల దుర్ఘటనకు కారణం : కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**చేవెళ్ల బస్సు ప్రమాదంపై బీజేపీ ఎంపీ విమర్శ**

**2016లో బీజాపూర్ రహదారి ప్రాజెక్టు నిలిచిపోయిందని గుర్తుచేత**

**నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందని వ్యాఖ్య**

**గడ్డం రంజిత్ రెడ్డి కంపెనీల కోసం మార్పులు చేశారని ఆరోపణ**

**ప్రజల ప్రాణాలను రాజకీయ లాభాలకోసం తాకట్టు పెట్టారని విమర్శ**



## అజారుద్దీన్‌కి రెండు కీలక శాఖలు

**మైనార్టీ వెల్ఫేర్ మరియు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ బాధ్యతలు అప్పగింపు**

**అక్టోబర్ 31న రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజారుద్దీన్**

**మంత్రివర్గంలో సమతుల్యత సాధించే క్రమంలో ప్రభుత్వం నిర్ణయం**





## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు.. ఆరుగురి మృతి!

# ఎన్డీయే గెలుపు ఖాయం

**బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే విజయం తప్పదని ప్రధాని మోదీ వ్యాఖ్య**

**రికార్డు స్థాయి మెజారిటీతో ప్రజలు తీర్పు ఇవ్వనున్నారని విశ్వాసం**

**రాహుల్, తేజస్విపై ప్రధానమంత్రి వ్యంగ్య వ్యాఖ్యలు**

**మహిళా కార్యకర్తలతో వర్చువల్ సమావేశం నిర్వహించిన మోదీ**



ప్రధాని నరేంద్ర మోదీ బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి భారీ విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. ప్రజలు ఇప్పటికే రికార్డు స్థాయి మెజారిటీతో తీర్పు ఇవ్వాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. మంగళవారం ఆయన బిహార్ బీజేపీ మహిళా కార్యకర్తలతో నమో యాప్ ద్వారా వర్చువల్‌గా మాట్లాడారు. మహిళా కార్యకర్తల కృషిని ప్రశంసిస్తూ, ఎన్నికలలో వారి పాత్ర కీలకమని చెప్పారు. గత రెండు దశాబ్దాల్లో ఎప్పుడూ లేని స్థాయిలో ప్రజల మద్దతు లభిస్తోందని మోదీ అన్నారు. మహిళల పాల్గొనడం ఎక్కువగా కనిపిస్తోందని, ఇది పార్టీ విజయానికి సూచనగా భావిస్తున్నానని

(మిగతా 2వ పేజీలో)



### రేపటి నుండి ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను
## విచారించనున్న స్పీకర్

**నవంబర్ 6, 7, 12 మరియు 13 తేదీల్లో విచారణ**

**ఇరువైపుల వాదనలు విననున్న స్పీకర్**

**ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విచారణ**

బీఆర్ఎస్ దాఖలు చేసిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి రెండో దశ విచారణను నిర్వహించనున్నారు. రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ కింద నవంబర్ 6, 7, 12 మరియు 13 తేదీల్లో విచారణ చేపట్టనున్నారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో

(మిగతా 2వ పేజీలో)

## హైదరాబాద్‌లో కొత్త విదేశీ పెట్టుబడి కేంద్రం

**జర్మనీకి చెందిన డోయిచ్ బోర్స్ సంస్థ విస్తరణలో భాగంగా కొత్త కేంద్రం**

**వచ్చే రెండేళ్లలో వెయ్యికి పైగా ఉద్యోగాల సృష్టి అవకాశం**

**పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి సహకారం ఇస్తామని సీఎం రేవంత్ హామీ**



హైదరాబాద్, నవంబర్ 5, 2025: జర్మనీకి చెందిన ప్రముఖ ఆర్థిక సంస్థ డోయిచ్ బోర్స హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో నగరంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని సంస్థ ప్రకటించింది. కొత్త కేంద్రం ద్వారా వచ్చే రెండు సంవత్సరాల్లో సుమారు వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. జర్మన్ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణకు మూడు రోజుల వర్ష సూచన

### బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనాల ప్రభావం

### బుధ, గురువారాల్లోనూ అక్కడక్కడ వర్ష సూచన

### గడిచిన 24 గంటల్లో పలు జిల్లాల్లో నమోదైన వర్షపాతం



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన అందించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది. వాతావరణ శాఖ వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ తీరానికి ఆనుకొని మధ్య బంగాళాఖాతంలో సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఒక ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీనికి తోడు ఉత్తర తమిళనాడు తీర ప్రాంతంలో 5.8 కిలోమీటర్ల ఎత్తులో మరో ఆవర్తనం ఏర్పడింది. ఈ రెండింటి ప్రభావంతో తెలంగాణలో వాతావరణం మారిందని, వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారులు వివరించారు. ముఖ్యంగా మంగళవారం రాష్ట్రంలోని నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడవచ్చని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున, ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఇక బుధ, గురువారాల్లో సైతం రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా, గడిచిన 24 గంటల్లో జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, వికారాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, కొత్తగూడెం తదితర జిల్లాల్లో ఇప్పటికే తేలికపాటి వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ వెల్లడించింది.




# అజారుద్దీన్‌కి 2 కీలక శాఖలు

హైదరాబాద్, నవంబర్ 4, 2025 : మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ అజారుద్దీన్‌కి తెలంగాణ ప్రభుత్వం శాఖలను కేటాయించింది. ఆయనకు మైనార్టీ సంక్షేమం (%వీఱఅశీతీఱ్‌ఎ ఔవశ్రీ్ఱుతీవ%) మరియు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (%ూబఎశ్రీఱఛ జుఅ్‌వతీజూతీఱంవం%) శాఖలు అప్పగించింది. అజారుద్దీన్ ఇటీవల, అక్టోబర్ 31న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనకు ఏ శాఖలు ఇవ్వబోతున్నారన్నదానిపై రాజకీయ వర్గాల్లో చర్చ నడిచింది. ముఖ్యంగా హోంశాఖ ఆయనకు దక్కుతుందన్న ఊహాగానాలు వినిపించాయి. అయితే చివరికి ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖలను కేటాయించింది. ఈ నిర్ణయం ద్వారా హోంశాఖ ఊహాగానాలకు తెరపడింది. బీఆర్‌ఎస్ పాలన సమయంలో మైనార్టీ వర్గానికి ఉప ముఖ్యమంత్రి హోదా ఇచ్చిన నేపథ్యంతో, ప్రస్తుత మంత్రివర్గంలో కూడా సమతుల్యత కాపాడే ప్రయత్నం చేసినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అజారుద్దీన్ తన కొత్త బాధ్యతల్లో మైనార్టీల అభివృద్ధి, పబ్లిక్ సంస్థల పునరుద్ధరణపై దృష్టి సారించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## రియల్ ఎస్టేట్ దాహమే చేవెళ్ల దుర్ఘటనకు కారణం : కొండా విశ్వేశ్వర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బస్సు ప్రమాదంపై బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన వెనుక రియల్ ఎస్టేట్ దాహం దాగి ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. "ప్రజల ప్రాణాలను రాజకీయ ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టడం దారుణం" అని అన్నారు. 2016లో బీజాపూర్ జాతీయ రహదారిని అధికారికంగా ప్రకటించినప్పటికీ, భూసేకరణను ఉద్దేశపూర్వకంగా ఆపివేసిన నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ ప్రమాదానికి పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. "రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం రహదారి ప్రాజెక్టును వదిలేశారు. ఇప్పుడు అదే నిర్లక్ష్యం ప్రాణాలను బలితీసుకుంది" అని వ్యాఖ్యానించారు. నాడు బీఆర్‌ఎస్‌లో ఉన్న, ప్రస్తుతం కాంగ్రెస్‌లో కొనసాగుతున్న గడ్డం రంజిత్ రెడ్డి తన కంపెనీల ప్రయోజనాల కోసం రహదారి మార్గాన్ని మార్చారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. అలైన్‌మెంట్ మార్పులు చేయడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని ఆయన అన్నారు. "భూసేకరణ చేయడంలో అప్పటి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. వంద శాతం బాధ్యత గత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే" అని ఆయన స్పష్టం చేశారు. నాయకుల రియల్ ఎస్టేట్ దాహానికి సాధారణ ప్రజలే బలవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. చివరిగా, "ప్రభుత్వాలు ప్రాజెక్టులను ప్రజల అవసరాలకోసం చేయాలి, లాభాల కోసం కాదు" అని ఎంపీ హితవు పలికారు.

# హైదరాబాద్‌లో కొత్త విదేశీ పెట్టుబడి కేంద్రం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసింది. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టే నిర్ణయాన్ని సీఎం స్వాగతించారు. రాష్ట్రంలో పెట్టుబడులు చేసేందుకు అవసరమైన సహకారం అందిస్తామని రేవంత్ తెలిపారు. హైదరాబాదును సాంకేతికత, ఆవిష్కరణల కేంద్రంగా మార్చాలనే ప్రయత్నం కొనసాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు జర్మన్ భాష నేర్చుకునే అవకాశాలు కల్పించేందుకు ఇక్కడే శిక్షకులను నియమించాలని ఆయన సూచించారు. జర్మన్ కంపెనీలు ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగాల్లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని సీఎం కోరారు. సమావేశంలో డోయిచ్ బోర్స ప్రతినిధులు క్రిస్టోఫ్ బోమ్, అమిత్ దేశాయ్, అజిత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధులు కూడా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. రాష్ట్రంలో డేటా సెంటర్ విస్తరణ ప్రణాళికలపై చర్చ జరిగింది. పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు.



# భారత్‌పై అమెరికా టారిఫ్‌లు పెరుగుదల వాణిజ్య సంబంధాల్లో కొత్త దశ

**అమెరికా కొత్త టారిఫ్ జాబితాలో భారత్‌కు అధిక సుంకాలు**

**చైనాపై సుంకాల తగ్గింపు, వాణిజ్య ఒప్పందాలతో మారిన పరిస్థితి**

**రెండు దేశాల మధ్య చమురు, వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి**

**నిపుణుల అంచనా: దీర్ఘకాలంలో చర్చల ద్వారానే పరిష్కారం**

**భారత్-అమెరికా ఆర్థిక సంబంధాలు స్థిరంగా కొనసాగుతాయనే విశ్వాసం**

**టారిఫ్ ప్రభావం ఐటీ, ఎగుమతి రంగాలపై పరిమితంగానే ఉంటుందని విశ్లేషణ**

న్యూఢిల్లీ, నవంబర్ 3 : అమెరికా వాణిజ్య విధానాల్లో తాజా మార్పులు చోటుచేసు కున్నాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొత్త టారిఫ్ జాబితాను ప్రకటించగా, ఇందులో భారత్‌పై 50 శాతం సుంకం కొనసాగుతోంది. మరోవైపు చైనా నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై సుంకాలను 57 శాతం నుంచి 47 శాతానికి తగ్గించారు. అమెరికా–చైనా వాణిజ్య చర్చలు సానుకూలంగా కొనసాగుతుండటంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గాయని అంతర్జాతీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్‌పై ఉన్న టారి ఫ్‌లు యథాతథంగా కొనసాగుతున్నాయి. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందాలపై చర్చలు గత కొంతకాలంగా సాగుతున్నాయి. ఇంధన దిగుమతులు, సాంకేతిక సహకారం, రక్షణ ఉత్పత్తుల ఎగుమతి వంటి అంశాలు ఇందులో ప్రధానంగా ఉన్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, టారిఫ్‌ల పెరుగుదల తాత్కాలికమని, ఇరు దేశాల మధ్య సంభాషణల ద్వారానే పరిష్కారం సాధ్యమవుతుందని భావిస్తున్నారు. వాణిజ్య విశ్లేషకులు చెబుతున్నట్లు, ఈ సుంకాల ప్రభావం భారత ఐటీ, ఫార్మా, ఆటో రంగాలపై పరిమితంగానే ఉంటుందని అంచనా. గత కొన్నేళ్లుగా భారత్–అమెరికా ఆర్థిక బంధం స్థిరంగా ఉందని, దీర్ఘకాలంలో పెట్టుబడులు మరియు ఉద్యో గావకాశాల రూపంలో రెండు దేశాలకూ లాభం కలుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

## హిందూజా గ్రూప్ చైర్మన్ గోపీచంద్ హిందూజా కన్నుమూత

**85 ఏళ్ల వయసులో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గోపీచంద్ తుదిశ్వాస**

**బ్రిటన్‌లో అత్యంత సంపన్న కుటుంబంగా గుర్తింపు**

**వ్యాపార సామ్రాజ్యాన్ని ప్రపంచ స్థాయికి చేర్చడంలో కీలక పాత్ర**

**గతంలో కుటుంబంలో ఆస్తుల వివాదం కోర్టుకెక్కిన వైనం**



ప్రముఖ పారిశ్రామికవేత్త, హిందూజా గ్రూప్ చైర్మన్ గోపీచంద్ హిందూజా (85) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, లండన్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నలుగురు హిందూజా సోదరులలో గోపీచంద్ రెండోవారు. పెద్ద సోదరుడు శ్రీచంద్ హిందూజా 2023లో మరణించిన విషయం తెలిసిందే. వ్యాపార వర్గాల్లో 'జీపీ'గా సుపరిచితుడైన గోపీచంద్, 1950లో తమ కుటుంబ వ్యాపారంలో అడుగుపెట్టారు. అప్పట్లో ఇండో–మిడిల్ ఈస్ట్ మధ్య ఒక ట్రేడింగ్ కంపెనీగా ఉన్న హిందూజా గ్రూప్‌ను తన సోదరులతో కలిసి బహుళజాతి వ్యాపార సామ్రాజ్యంగా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం హిందూజా గ్రూప్ ఆటోమోటివ్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఐటీ, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్, మీడియా వంటి 11 రంగాల్లో విస్తరించి ఉంది. అశోక్ లేలాండ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎన్ఎక్స్‌టీ డిజిటల్ వంటివి ఈ గ్రూప్‌లోని ప్రముఖ బ్రాండ్లు. ఇటీవలే 'సండే టైమ్స్ రిచ్ లిస్ట్' 2025 ఎడిషన్‌లో గోపీచంద్ హిందూజా కుటుంబాన్ని బ్రిటన్‌లో అత్యంత సంపన్న కుటుంబంగా ప్రకటించింది. వారి నికర ఆస్తి విలువ 32.3 బిలియన్ పౌండ్లుగా అంచనా వేసింది. అయితే, 2021లో హిందూజా కుటుంబంలో ఆస్తుల వివాదం లండన్ కోర్టు వరకు చేరింది. తమను నిధులు, నిర్ణయాల ప్రక్రియ నుంచి అంకుల్స్ దూరం పెడుతున్నారని శ్రీచంద్ హిందూజా కుమార్తెలు వినూ, షాను ఆరోపించారు. దీనికి గోపీచంద్, ప్రకాశ్, అశోక్ సోదరులు స్పందిస్తూ.. "అంతా అందరిదీ, ఏదీ ఎవరిదీ కాదు" అని 2013లో చేసుకున్న ఒప్పందాన్ని ప్రస్తావించారు. ఈ వివాదం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ముంబైలోని జై హింద్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన గోపీచంద్, యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్‌మినిస్టర్, రిచ్‌మండ్ కాలేజీల నుంచి గౌరవ డాక్టరేట్‌లు అందుకున్నారు. ఆయన మృతి పట్ల పలువురు పారిశ్రామికవేత్తలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు: ఆరుగురి మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో నేడు ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. జైరామ్‌నగర్ స్టేషన్ సమీపంలో ఒక ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కనీసం ఆరుగురు మరణించినట్లు భావిస్తున్నారు. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కోర్బా ప్యాసింజర్ రైలు, ఆగి ఉన్న ఒక గూడ్స్ రైలును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ప్యాసింజర్ రైలు మొదటి బోగీ.. గూడ్స్ రైలు పైకి ఎక్కింది. ప్రమాద స్థలం నుంచి వచ్చిన వీడియోలలో ఈ దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఆరుగురు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. నష్టం అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇది పాలనా? లేక దౌర్జన్య శాసనా?: కేటీఆర్

ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు, రిటైర్ అయిన సిబ్బంది పైన కఠిన చర్యలు ప్రజా వ్యతిరేకమని వ్యాఖ్యానించారు. "పీఆర్‌సీ లేదు, డీఏ పెంపు లేదు, జీతాల్లో కోతలు మాత్రమే. ఇది ప్రభుత్వ పాలనా లేదా రౌడీ ధోరణి?" అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సాధారణ పోటీ కాదని ఆయన అన్నారు. "బీఆర్‌ఎస్ నిర్మించిన అభివృద్ధి, కాంగ్రెస్ తెచ్చిన అస్తవ్యస్తత మధ్య పోటీ ఇది. ప్రజలు ఈసారి వివేకంతో నిర్ణయం తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ శాంతి భద్రతలతో పాటు ఐటీ రంగం, వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ అన్ని విభాగాలు ఎదిగాయని గుర్తుచేశారు. "కార్మికుడు నుంచి పూజారి వరకు ప్రతి వర్గం బాగుపడేలా మా ప్రభుత్వం కృషి చేసింది" అని చెప్పారు. రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, నిరుద్యోగులు ఇప్పుడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నారని పేర్కొన్నారు. "420 వాగ్దానాలు ఇచ్చి ఒక్కటీ అమలు చేయలేదు. ఉచిత నీటి పథకం రద్దు చేశారు. పేదలపై ఒత్తిడి చూపే పాలన ఎప్పటికీ నిలవదు" అని వ్యాఖ్యానించారు. చివరిగా, "జూబ్లీహిల్స్ ఓటర్లు ఇచ్చే తీర్పే కాంగ్రెస్ ప్రభుత్వానికి పాఠం చెబుతుంది. ప్రజలే అసలైన న్యాయనిర్ణేతలు" అని కేటీఆర్ అన్నారు.

## హైదరాబాద్ భవిష్యత్ కోసం బీజేపీకి ఓటెయ్యండి

ప్రజలను పంపించివేసిన ఘనత మజ్లిస్‌దే" అని విమర్శించారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, మజ్లిస్ మద్దతు కోసం కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని తెలిపారు. "ఈ రెండు పార్టీల మధ్య చీకటి ఒప్పందం ఉంది. కేటీఆర్, రేవంత్‌లు ఒకే కుటుంబానికి చెందినవారిలా ప్రవర్తిస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల బంజారాహిల్స్‌లో ఉన్న పెద్దమ్మ గుడిని కూల్చిందని, మరోవైపు కొన్ని ప్రాంతాల్లో ఖబరస్తాన్‌లకు భూములు కేటాయించిందని ఆరోపించారు. "ఇది మసీదు రాజకీయాలు, గూండాల పద్ధతి" అని ఆయన వ్యాఖ్యానించారు. "హైదరాబాద్‌లో మార్పు రావాలంటే బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలి. నగర అభివృద్ధి కోసం ప్రజలతో మమేకమై ఉండే బీజేపీ అభ్యర్థి లంకెల దీపక్‌రెడ్డిని గెలిపించండి" అని ఆయన పిలుపునిచ్చారు. రోడ్‌షోలో ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా, మాజీ ఎమ్మెల్యే లక్ష్మయ్య, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్, బీజేపీ మధ్య చీకటి ఒప్పందం

కమలానికి మద్దతు ఇవ్వడమే. కారు ఢిల్లీ చేరగానే కమలంగా మారుతుంది. బీజేపీకి బీఆర్‌ఎస్ నిశ్శబ్ద భాగస్వామి" అని ఎద్దేవా చేశారు. 2007లో పీజేఆర్ కుటుంబానికి అన్యాయం చేసిన కేసీఆర్ ఇప్పుడు సెంటిమెంట్ పేరిట ఓట్లు అడగడం నాటకమని రేవంత్ వ్యాఖ్యానించారు. "రహమత్‌నగర్ చౌరస్తాలో కేటీఆర్ పీజేఆర్ కుటుంబానికి క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు. "మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడే హక్కు బీఆర్‌ఎస్‌కి లేదు. సొంత చెల్లిని ఆస్తి వివాదంలో బయటకు పంపినవాడు మాగంటి సునీతకు మద్దతు ఇస్తాడా?" అని ప్రశ్నించారు. "ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రేషన్ కార్డులు, సన్న బియ్యం వంటి పథకాల రద్దు బీఆర్‌ఎస్ లక్ష్యం" అన్నారు. చివరగా, "జూబ్లీహిల్స్ పేదలకు నాలుగు వేల ఇళ్లు ఇవ్వడం నా బాధ్యత. ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం" అని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. సభలో మంత్రులు, పీసీసీ నాయకులు, పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే గెలుపు ఖాయం

చెప్పారు. రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్‌లను ఉద్దేశించి మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. "ఇద్దరు యువరాజులు రాష్ట్రమంతా తిరుగుతున్నా ప్రజలు విశ్వసించడం లేదు," అని అన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన నాయకులు స్థానిక పండుగలను అవమానించారని ఆరోపించారు. బిహార్‌లోని పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలు ఎన్డీయేను విశ్వసిస్తున్నారని మోదీ తెలిపారు. మహిళల సాధికారతకు కట్టుబడి ఉన్నామని, వారికి సురక్షిత వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఎన్డీయే పాలనలో ఆడబిడ్డల విద్య, ఉపాధి అవకాశాలు విస్తరించాయని మోదీ పేర్కొన్నారు. మహిళలు ఇప్పుడు స్వయం ఉపాధి సృష్టించి, ఇతరులకు కూడా ఉద్యోగాలు ఇస్తున్న స్థాయికి చేరుకున్నారని అన్నారు.

## రేపటి నుండి ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను విచారించనున్న స్పీకర్

చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్‌ఎస్ కోరుతోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్ (జగిత్యాల), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), అరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి)లను అనర్హులుగా ప్రకటించాలన్న పిటిషన్లపై విచారణ జరగనుంది. స్పీకర్ ఇరువైపుల వాదనలు వింటారు. తొలుత పిటిషనర్లు, ఆ తర్వాత ప్రతివాదులను క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. రోజుకు ఇద్దరు చొప్పున విచారణ జరగనుంది. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కెమెరాల సమక్షంలో విచారణ కొనసాగుతుంది. మొదటి దఫా విచారణ సెప్టెంబర్ 29, అక్టోబర్ 1, అక్టోబర్ 24 తేదీల్లో జరిగింది. ప్రకాశ గౌడ్, కాలే యాదయ్య, గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలను విచారించారు. తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో అనర్హత పిటిషన్లను విచారించడం ఇదే మొదటిసారి.

# యూసఫ్ గూడలో కాలినడకన విస్తృత ప్రచారం

## ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి తీగుళ్ల పద్మారావు గౌడ్



(వాయిస్ టుడే) నవంబర్ 4, 2025: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. మంగళవారం సాయంత్రం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్, సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, పుస్తె శ్రీకాంత్ తదితర ప్రముఖులతో కలిసి యూసఫ్ గూడలో కాలినడకన విస్తృత ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు లక్ష్మీనరసింహ నగర్, కృష్ణానగర్ ప్రాంతాల్లో గల్లీ గల్లీ తిరుగుతూ, ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. పార్టీ శ్రేణులు, మహిళలు, మైనారిటీలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే పద్మారావులు మాట్లాడుతూ.. "స్వర్గీయ మాగంటి గోపీనాథ్ గారి సతీమణి, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు ఓటేసి ఘన విజయం సాధింపజేయాలి," అని ఓటర్లను కోరారు.

ప్రచారం సందర్భంగా కార్యకర్తలు గోడలపై స్టికర్లు అంటించి, షాపుల వద్ద కరపత్రాలు పంచి, నమూనా ఈవీఎంలలో 3వ నంబరులో ఉన్న కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ శ్రేణులు గులాబీ జెండాలు చేతబట్టి, మెడలో కండువాలు వేసుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు:

"జై తెలంగాణ – జై జై తెలంగాణ!"
"జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్!"
"వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం!"
"కారు గుర్తుకే మన ఓటు – సునీతను గెలిపిద్దాం!"

సుమారు రెండు గంటల పాటు కొనసాగిన ఈ కాలినడక ప్రచారంలో కార్పొరేటర్ హేమ, సీనియర్ నాయకులు వాసాల వెంకటేష్, పర్వతం సతీష్, పవన్ రెడ్డి, మీర్ రహత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జోరు

### నవీన్ యాదవ్ ఘన విజయం ఖాయం

### సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్

(వాయిస్ టుడే) నవంబర్ 4, 2025: జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవనున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో సేవాదళ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ, ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

జితేందర్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, వైట్ రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఉచిత ఇళ్లు, ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూం పథకం ద్వారా నిరుపేదలకు గృహాలు, 10 లక్షల రూపాయల వరకు ఉచితంగా ఆరోగ్యశ్రీ సేవలు ఇవన్నీ కాంగ్రెస్ పాలనలో సాధ్యమయ్యాయి," అని అన్నారు. తదుపరి మాట్లాడుతూ.. "10 సంవత్సరాలు టిఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ పాలించినా జూబ్లీహిల్స్ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాంత అభివృద్ధికి కృత నిశ్చయంతో ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సంకల్పంతో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది కానీ, కేంద్ర ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైంది," అని ఆయన విమర్శించారు. జితేందర్ ప్రజలకు పిలుపునిస్తూ.. "జూబ్లీహిల్స్ అభివృద్ధికి, బీసీల హక్కుల సాధనకు, పేదల సంక్షేమానికి నవీన్ యాదవ్ గెలుపు కీలకం. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్‌ను ఘన విజయం సాధింపజేయాలి," అని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సేవాదళ్ కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొని నినాదాలు చేశారు.



## బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించుకుందాం

### బీసీ జేఏసీ చైర్మెన్ : ఆర్.కృష్ణయ్య



సికింద్రాబాద్ (వాయిస్ టుడే): 42% రిజర్వేషన్ల సాధనకై ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కలశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన బీసీ విద్యార్థి దీక్ష కార్యక్రమంలో నూకల మధు యాదవ్ సభాధ్యక్షన హాజరైన ముఖ్య అతిథి బీసీ జేఏసీ చైర్మెన్ ఆర్.కృష్ణయ ,మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంత రావు,బీసీ జేఏసీ కో ఆర్డినేటర్ గుజ్జ సత్యం నారగోని, మినరల్ కార్పొరేషన్ చైర్లేన్ ఇరావత్ అనిల్ పాల్గొని, విద్యార్థులకు పూల మాల వేసి దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు రావాల్సిన హక్కుల తెలంగాణలో ఉన్న బీసీలు అందరు ఒక్కటై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని,రాబోయే రోజులో విద్యార్థులు విద్యా,ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్ల కొరకు ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని,42% రిజర్వేషన్ల అమలు చేసే స్థానిక సంస్థల ఎన్నికలు,ఉద్యోగ నోటిఫికేషన్‌లు విడుదల చేయాలని లేకుండా ప్రభుత్వాలకు ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.దీక్షను ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ కొండా నాగేశ్వర్,ప్రొఫెసర్ భీనవేణి రాం షెఫర్డ్,నిమ్మరసం ఇచ్చి విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ గౌరవ అధ్యక్షులు డా..జంపాల రాజేష్, చైర్మెన్ కొమ్మనబోయిన సైదులు,వైస్ చైర్మన్ బారీ అశోక్,అధ్యక్షులు చేరాల వంశీ,వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల రవికుమార్,కార్యదర్శి కాడారి రమేష్ యాదవ్ ,సంతోష్,వెంకట్,భూషణ్,మహిళా నాయకురాలు దాసోజు లలిత,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ లింగం,రాంబాబు మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి అరుణ్, బీసీ సంఘం అధ్యక్షులు నరేందర్,భీమ్ డ్రమ్ వెంకట్,వేదాంత్ మౌర్య,హై కోర్టు అడ్వకేట్ వంశి కృష్ణ,అమృత్ కళ్యాణ్,హరీష్,రాజు నేత,మానవ హక్కుల పోరం బాలరాజు,యాదవ విద్యార్థి నాయకులు సిద్దు యాదవ్ వివిధ విద్యార్థి,కూల సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రహదారి విస్తరణ లేకపోవడమే ప్రమాదాలకు కారణం

### ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి

కవాడిగూడ, నవంబర్ 4 పెరిగిన జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా రహదారుల విస్తరణ లేనికారణంగా సిత్యం పదుల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతన్నాయని తెలంగాణ న్యాయ వాదుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. నగరం నుంచి కర్ణాటక రాష్ట్రాన్ని కలిపే రాష్ట్ర రహదారి మన్నెగూడ చౌరస్తా వరకు దాదాపు 30కి పైగా మూల మలుపులు ఉన్నాయని, అవి యమపురికి దారులుగా చెప్పవచ్చన్నారు. ఈ మలుపుల వద్ద ప్రణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం కవాడిగూడ లోని జేఏసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమా" ఎ'శంలో ఆయన మాట్లాడుతూ ఈ రహాదారిలో రాత్రివేళల్లో తిరిగి ఇంటికి చేరేవరకు భయాందోళన చెందాల్సివస్తుందన్నారు. ప్రతి రోజు రోడ్డు ప్రమా దాలు జరుగుతున్నాయని, ప్రత్యేకంగా మన్నెగూడ చౌరస్తా వరకు రహాదారి వెడల్పు లేకపోవడం, రహా దారి విస్తరణ పనులు నత్తనడకన సాగడం మరో కార ణమని ఆయన వివరించారు. రంగారెడ్డి జిల్లా పచ్చి మ భాగం అభివృద్ధికి నోచుకోకపోవడం దురదృష్ట కరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతను విస్మరించి ఒకరిపై మరోకరు చెప్పుకుంటున్నాయని.. ఉందో అమాయక ప్రజలు ప్రమాణాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైన ఆ దించి రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా చేపట్టాలని ఆయన కోరారు. జిల్లా ప్రజలు ఉద్యమించే వరకు చూడవద్దని, రాజకీయాలతో కాలం గడపడం, పులిగారి గోవర్దన్ రెడ్డి సంతాపాలు తెలప డం ప్రజా సంక్షేమం కాదని ఆయన హితువు పలికారు.

# మైనారిటీల సమస్యల పరిష్కారానికి హామీ : ఎంపీ వద్దిరాజు





(వాయిస్ టుడే) నవంబర్ 4, 2025: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మంగళవారం సాయంత్రం కృష్ణానగర్, లక్ష్మీనరసింహా నగర్ ప్రాంతాల్లో ముస్లిం మైనారిటీలను కలిశారు. ఈ సందర్భంగా మైనారిటీ మహిళలు తమకు సొంత ఇళ్లు లేక కిరాయిల భారంతో ఇబ్బందులు పడుతున్నామని, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని, అలాగే ఖబ్రస్థాన్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి అని కోరారు. వారి ఆవేదనను శ్రద్ధగా విన్న ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ.. "మైనారిటీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెస్తుంది. ఒకవేళ ఈ ప్రభుత్వంలో న్యాయం జరగకపోతే, బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టించి ఇస్తాం. ఖబ్రస్థాన్ స్థలాల కేటాయింపుపై కూడా తక్షణ చర్యలు తీసుకుంటాం," అని హామీ ఇచ్చారు. ముస్లిం మైనారిటీలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ సమావేశంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, స్థానిక నేతలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ రవిచంద్రకు ఘన స్వాగతం పలికారు.



## యూసఫ్‌గూడలో బీఆర్ఎస్ ప్రచార జోరు

(వాయిస్ టుడే) నవంబర్ 4, 2025: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం మరింత వేగం పుంజుకుంది. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ బండారు రాజ్ కుమార్ పటేల్, సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, చల్లా హరిశంకర్ తదితరులు మంగళవారం రాత్రి యూసఫ్ గూడలో విస్తృత ప్రచారం నిర్వహించారు. వీరు స్థానిక ప్రజలతో భేటీ అవుతూ, స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి బీఆర్ఎస్ అభ్యర్థి సునీత గారికి ఓటు వేసి ఘన విజయం సాధించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మహిళా సమాఖ్యలు పాల్గొని బీఆర్ఎస్ తరపున నినాదాలు చేశారు.

## ABVP గ్రేటర్ హైదరాబాద్ సిటీ సెక్రెటరీగా పృథ్వి తేజ



సికింద్రాబాద్ (వాయిస్ టుడే): ఎల్.బి.నగర్ వేదికగా గ్రేటర్ హైదరాబాద్ మహా సభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎబివిపి గ్రేటర్ హైదరాబాద్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎబివిపి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలుగా మలోబిక, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శిగా పృథ్వి తేజ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభల వేదికగా గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి పృథ్వీతేజ హైదారాబాద్ వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ పరిస్థితులు మీద మరియు హైదరాబాద్ స్థితి మీద తీర్మానాలు ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ క్రమంలో పృథ్వీతేజ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి పదే పదే తెలంగాణ రైసింగ్ నెంబర్ 1 అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు అవును నిజమే రైజింగ్ నంబర్ 1 దేంట్లో నెంబర్ 1 అంటే అమ్మాయిల భద్రతలో విఫలంలో నెంబర్ 1, హైదరాబాద్ భద్రత బలగలా విఫలంలో నెంబర్ 1, విద్యార్థులకు గజాయి సప్లై చేయడంలో నెంబర్ 1 అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎబివిపి జాతీయ సహ సంఘటన కార్యదర్శి శ్రీ బాల కృష్ణ, ఎబివిపి దక్షిణ మధ్య క్షేత సంఘటన కార్యదర్శి శివ కుమార్, తెలంగాణ ప్రాంత సంఘటన కార్యదర్శి లవన్ కుమార్ గారు, గ్రేటర్ హైదరాబాద్ సంఘటన కార్యదర్శి రాజశేఖర్, గ్రేటర్ హైదరాబాద్ ప్రముఖ్ డాఎ రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాఎ జానా రెడ్డి , తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు గారు , ఎల్.బి. నగర్ విభాగ్ కన్వీనర్ శ్యామ్ కిరణ్ గారు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్‌లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించండి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నాచారం (వాయిస్ టుడే):జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్ పరిధిలో బస్తీ ప్రచారం పాదయాత్ర కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న కేంద్ర మంత్రివర్యులు శ్రీ %+%. కిషన్ రెడ్డి. బోరబండ ఇంచార్జ్ హన్మకొండ మాజీ శాసనసభ్యులు ధర్మారావు, డివిజన్ కోఆర్డినేటర్ తాడూరి శ్రీనివాస్.మాధవరం కాంతారావు,మర్రి మోహన్ రెడ్డి,ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ ను చూస్తున్నారు,10 సంవత్సరాలు పాలించి ఈ నియోజకవర్గాన్ని పట్టించుకోని %దీ=వా% పార్టీని చూసారు ఇప్పుడు ప్రపంచ దేశాలలో మన భారత దేశాన్ని అగ్రదేశాలతో సమానంగా నిలబెట్టిన బిజెపి ప్రభుత్వాన్ని చూస్తున్నారు కావున ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి గుర్తు కమలం గుర్తుకు ఓటువేసి గెలిపించుకొని ఈ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ పోతగాని గోపాల్ గౌడ్ ,బోరబండ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్, వేణుగోపాల్,క్రాంతి కుమార్, మంజులవాని, కళావతి మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్దసంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## GHMCలో గెలుపే లక్ష్యంగా RPI (భీమ్ రావ్ అంబేద్కర్) మహిళా రాష్ట్ర కమిటీ పనిచేయాలి

### తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్

నాచారం (వాయిస్ టుడే): GHMCలో గెలుపే లక్ష్యంగా RPI (భీమ్ రావ్ అంబేద్కర్)మహిళారాష్ట్ర కమిటీ పనిచేయాలని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ పిలుపు ఇచ్చారు మంగళవారం తార్నాకలోని రాష్ట్ర కార్యాలయం లో ఆ పార్టీ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీమతి S. కావేరి జాయింట్ సెక్రటరీ గా శ్రీమతి J. వసంత రాష్ట్ర కమిటీ సభ్యులుగా శ్రీమతి జామున శ్రీమతి మేడారం మరియ శ్రీమతి కే భార్గవి అలాగే GHMC అధ్యక్షులుగా డాక్టర్ వనజలను నియమించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జనవరి 3 2026 న చదులతల్లి సావిత్రిభాయ్ పూలే జయంతి సందర్బంగా స్ఫూర్తి దివస్ పేరుతో సరూర్ నగర్ స్టేడియంలో వేలాది మంది మహిళతో భారీ భాహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సభకు ముఖ్య అతిధిగా అంబేద్కర్ మనువడు డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ హాజరువుతున్నారని ప్రజలు వేలాదిగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు ఇంకా కార్యక్రమంలో ఆ పార్టీ ఏపీ తెలంగాణ ఇంచార్జి డాక్టర్ మేజర్ చంద్రకాంత్ రాష్ట్ర కోశాధికారి మురళి తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనమయ సంఘానికి ఎన్నికలు జరిపించాలి

**గౌరవ అధ్యక్షులు కుందారం గణేష్ చారికి వినతిపత్రం ఇచ్చిన మనుమయ సంఘం ప్రతినిధులు**

నాచారం (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం తాత్కాలిక కమిటీని తక్షణమే రద్దుచేసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపించాలని కోరుతూ సంఘం గౌరవ అధ్యక్షులు కుందారం గణేష్ చారిని మనుమయ సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. మంగళవారం సైనిక్పురి లోని బీసీ కుల సంఘాల జేఏసీ కార్యాలయంలో కుందారం గణేష్ చారిని మనమయ సంఘం ప్రతినిధులు నాగారం భాస్కరాచారి, పుల్లోజు అశోక్ చారి, రాలె బండి విష్ణు చారి, శ్రీనివాస్ చారి, వలబోధి నరసింహ చారి, రాళ్ల బండి భార్గవ చారి, కాసోజు విశ్వనాథం తదితరులు కలిసి ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మనుమయలను కల్పి ఎలక్షన్ జరిపించాలని, విశ్వబ్రాహ్మణ సంఘం, స్వర్ణకార సంఘానికి ఏ విధంగా ఎన్నికలు జరుగుతున్నాయో ఆ విధంగా జరిగేటట్లు కృషి చేయాలని ముక్తకంఠంతో గణేష్ చారి ని కోరారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ సంఘం పెద్దలతో విచారించి తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో బిక్కు బిక్కుమని జీవిస్తున్న మనుమయాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సంక్షేమ పథకాలను వీరికి అందే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు జీవి శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..(వాయిస్ టుడే ప్రతినిధి ):- జాతీయ రాష్ట్రస్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని.. నూతనంగా ఎన్నికైన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్( ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టి యు డబ్ల్యు జే యు) యాదాద్రి భువనగిరి జిల్లా బాధ్యులు జీవి శ్రీనివాస్ పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మీడియా రంగంలో పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజలకు తగు న్యాయం చేస్తూ.. ప్రజాభిమానం పొందుతూ...ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేశానని ఆయన వివరించారు. అదేవిధంగా జర్నలిస్టులు రాష్ట్రస్థాయి లో, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలక ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేశానన్నారు. తాను జర్నలిస్టునే కాకుండా.. స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులుగా నిరుపేద ప్రజలకు అండగా ఉండి.. పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తూ.. ప్రజలకు సేవలు అందిస్తున్నానని ఆయన అన్నారు. తన ఎన్నికకు సహకరించిన సహచర జాతీయ స్థాయి,రాష్ట్ర స్థాయి జర్నలిస్టులకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. భువనగిరి వాస్తవ్యులు సీనియర్ పాత్రికేయులు జీవి శ్రీనివాస్ జర్నలిస్టుగానే కాకుండా ప్రజాసేవలో పాలుపంచుకుని నిరుపేదలకు అండగా నిలవడం..ప్రజల ఆశీర్వాదాలు పొందిన ఘనత జీవి శ్రీనివాస్ దేనని పలువురు అభిమానులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జీవి శ్రీనివాస్ జాతీయస్థాయిలో కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనందులకు పలువురు మిత్రులు, సహచర కలం వీరులు, సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రముఖ సీనియర్ పాత్రికేయులు జీవి శ్రీనివాస్ ఇంకా ఎన్నో..ఎన్నెన్నో.. ఉన్నత పదవులు అలంకరించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురు అభిమానులు కోరారు.



## బీసీ రిజర్వేషన్ సాధానకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఓయూ బీసీ జేఏసీ

**రాంచందర్ రావు, కిషన్ రెడ్డిలకు ఓయూ బీసీ జేఏసీ వినతి**

సికింద్రాబాద్, నవంబర్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): న్యాయబద్ధమైన బీసీ రిజర్వేషన్ సాధానకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఓయూ బీసీ జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఓయూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావ్,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం ఓయూ బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ... గడిచిన 78 సంవత్సరాలుగా బీసీ కులాలకు రిజర్వేషన్ లేక చట్ట సభల్లోకి వెళ్లే అవకాశం లేకుండా పోయిందన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో తీవ్ర అన్యాయం జరిగిందని అవేదన వ్యక్తం చేశారు. జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్ లు కల్పించే బాధ్యత అధికారంలో ఉన్న పాలకులపై ఉందని గుర్తు చేశారు. 42% బీసీ కులాల రిజర్వేషన్ ల బిల్లును కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో బిల్లు పెట్టి, రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్ లో చేర్చే విదంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ దేశగాని సాంబశివ గౌడ్, డాక్టర్.నిజ్జన రమేష్ ముదిరాజ్, మాలిగ లింగ స్వామి,శివరాత్రి ప్రశాంత్, మాసంపల్లి అరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## ఓయూ విద్యార్థి సంఘాల మద్దతు కోరిన విద్యా సంస్థల యాజమాన్య సంఘాలు

సికింద్రాబాద్ (వాయిస్ టుడే):పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు విడుదల చేయాలని నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె కి మద్దతు తెలపాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీ లో జార్జిరెడ్డి %ూణుూఖ% తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్ నాగేశ్వర రావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ .సుమంత్ లను కలిసి విజ్ఞప్తి చేసిన విద్యా సంస్థల అధినేతలు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల కోసం చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలిపిన జార్జిరెడ్డి %ూణుూఖ% రాష్ట్ర నాయకత్వం

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం ఆగదు





**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య**

సికింద్రాబాద్, నవంబర్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు తమ పోరాటం ఆగదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. విద్యా, ఉద్యోగ, చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద అయిదు రోజుల రిలే నిరాహార దీక్షను మంగళవారం ప్రారంభించారు. ఈ దీక్షకు ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై న్యాయస్థానంలో ఉన్న కేసును వాదించేందుకు ప్రభుత్వం ప్రముఖ న్యాయవాదులను నియమించాలని డిమాండ్ చేశారు. కేసు వేసిన ప్రతీ బీసీ సంఘం వాదనలు వినాలని కోరారు. ఎన్నికలు నిర్వహించే అంశంపై కాకుండా రిజర్వేషన్ల శాతం నిర్ణయించే అంశంపై న్యాయస్థానంలో వాదనలు జరగాలని అన్నారు. జనాభా దామాషా ప్రకారం. బీసీలకు రిజర్వేషన్లు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే రాజ్యాంగ సవరణ చేయాల్సిందేనని అన్నారు. దీనికోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలని సూచించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో ఇతర రాష్ట్రాల్లో సైతం బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయని గుర్తు చేశారు. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బంద్ నిర్వహించి, మొత్తం స్తంభింపజేశామని గుర్తు చేశారు. ఇదిరాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. బంద్ తోనైనా ప్రభుత్వం, రాజ్యాంగబద్ధ సంస్థలు కళ్లు తెరిచి, బీసీల వాటా బీసీలకు ఇచ్చేందుకు ముందుకు రావాలన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 243 - డీ6 ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచే అధికారం రాజ్యాంగం రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిందని చెప్పారు. రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేశారని, వెంటనే జీవో జారీ చేసి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కేసులో యాభై శాతం సీలింగ్ను సుప్రీంకోర్టు ఎత్తివేసిందని అన్నారు. గతంలో ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డేటా ఉంటే యాభై శాతం సీలింగ్ను అధిగమించవచ్చునని సుప్రీంకోర్టు అభిప్రాయపడిందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ ఈరవత్రి అనిల్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ రిషి అరుణ్ కుమార్, ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, హైకోర్టు న్యాయవాది వంశీకృష్ణ, వీజీఆర్ నారగోని, బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్, జంపాల రాజేశ్, రాంబాబు, వెంకట్, వంశీ, మధు, సతీశ్, సిద్దు, రాజేందర్, పగిళ్ల సతీశ్,లింగయ్యయాదవ్, రాంగోపాల్యాదవ్, నిఖిల్, లక్ష్మీప్రసన్న, వాణి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఓటు హక్కు లేదని చిన్న చూపు

**తక్షణమే ఫీజు బకాయిలు సగమైనా చెల్లించాలి**

**ప్రేవేట్ కాలేజి యాజమాన్యం బంద్‌ను విరమించుకోవాలి: కాలపురెడ్డి సాయిబాబా**

సికింద్రాబాద్, నవంబర్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులకు ఓటు హక్కు లేదని ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని తెలుగు రాష్ట్రాల యువత అధ్యక్షులు, దక్షిణ మధ్య రైల్వే సభ్యులు కాలపురెడ్డి సాయిబాబా ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఫీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్టకష్టాల పాలవుతున్నారన్నారనీ, తక్షణమే ప్రభుత్వం విద్యార్థుల ఫీజుల బకాయిలు సగమైనా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రేవేట్ కాలేజి యాజమాన్యాలు విద్యార్థుల పరీక్షలను భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని బందును విరమింపజేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అందరికి బిల్లు చెల్లించమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారనీ, కాంట్రాక్టులకు ఇతరత్రా వారికి బిల్లులు చెల్లిస్తారు కాను విద్యార్థుల బిల్లులు చెల్లించరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫీజులు కట్టాలని విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారనీ, కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదనీ, సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారనీ చెప్పారు. సర్టిఫికెట్లు తీసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారనీ అన్నారు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వక పోవడం తో విదేశాలకు వెళ్లలేక ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారనీ అన్నారు.ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదనీ, అద్దె భవనాల అద్దె కట్టడం లేదనీ, కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారనీ, లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారనీ అన్నారు.

## ఈడబ్ల్యూఎస్ కమీషన్ ఏర్పాటు చేయాలి

**పాలకవర్గం ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలి**

**రాష్ట్ర రెడ్డి సంఘాల నాయకులు....**



సికింద్రాబాద్, నవంబర్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): జాతీయ,రాష్ట్ర స్థాయిలో ఈడబ్ల్యూఎస్ కు కమీషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర రెడ్డి సంఘాల నాయకులు, రాంరెడ్డి, జైపాల్ రెడ్డి లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో చలోఇంద్ర పార్క్ కార్యక్రమములో భాగంగా ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో రెడ్డి నిరసన దీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర వైశ్య వికాస చైర్మన్ కాచంసత్యనారాయణ, రెడ్డిసంఘాల నాయకులు పలువురు నాయకులు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్డి సంఘాల నాయకులు రాంరెడ్డి, గోపి జైపాల్ రెడ్డి పలువురు మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ కు పాలకవర్గం ఏర్పాటుచేసి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈడబ్ల్యూఎస్ వర్గాలకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ లో అర్హత మార్కులను90 నుంచి 75 కు కుదించాలని కోరారు. అదేవిధంగాఈడబ్ల్యూఎస్ వర్గాలకు కేటాయించి మిగిలిపోయిన పోస్టులను బ్యాక్ లాక్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. అన్ని పోటీ పరీక్షల్లో కూడా వయోపరిమితి సవరించాలని కోరారు. విద్యా, ఉద్యోగ అర్హత పరీక్షలలో రుసుములు తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో తెలంగాణ రెడ్డి సంఘం నాయకులు ఏనుగు సతీష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి, రెడ్డి సంజీవ రెడ్డి, పద్మ రెడ్డి, గీతారెడ్డి, జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీతనుజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

**తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ**

**ఓయూలో తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ర్యాలీ**




సికింద్రాబాద్, నవంబర్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని యూనివర్సిటీలలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ డిమాండ్ చేసింది.ఈ మేరకు మంగళవారం తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఓయు లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు డాక్టర్ పరశురాం మాట్లాడుతూ.. చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్న తమకు ఉద్యోగ క్రమబద్ధీకరణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించి, ఉద్యోగ భద్రతతో కూడిన యుజిసి పే స్కేల్ ను అమలు చేయాలని కోరారు. యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. తాము ఎన్ని ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తూ యూనివర్సిటీలు ఏ ప్లస్ గ్రేడ్ రావడంలో కీలకపాత్ర పోషిస్తున్నామని చెప్పారు. రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా బోధిస్తున్నామని అన్నారు. ఒకే విధమైన బోధన, ఒకే నియమ నిబంధనలో పనిచేస్తున్నప్పటికీ రెగ్యులర్ అధ్యాపకుల వేతనాలతో పోలిస్తే తమకు 25శాతం మాత్రమే అందిస్తున్నారని చెప్పారు. తమను క్రమబద్ధీకరించాలని ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వం జేఎల్, డిఎల్ లను క్రమబద్ధీకరించాలనుకునే సమయంలో ఎన్నికల కోడ్ రావడం వల్ల ఆ ప్రక్రియ ఆగిపోయిందన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ అధ్యాపకుల ఉద్యమాలను గౌరవించి అందరినీ రెగ్యులర్ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ఒకవేళ రెగ్యులర్ అరైజేషన్ ప్రక్రియ లేట్ అయితే బేసిక్ పే ప్లస్ హెచ్ఆర్ఏ ప్లస్ డీఏ 3శాతంతో కూడిన స్కేలు అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీలు ఇచ్చి ఆరు నెలలు గడిచిన ఎలాంటి బెనిఫిట్ రాకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి క్రమపద్ధీకరణ ప్రక్రియ మొదలుపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రక్రియ ఆలస్యమైతే బేసిక్ పే ప్లస్ హెచ్ఆర్ఏ ప్లస్ డీఏ 3శాతం ఇంక్రిమెంట్ తో కూడిన యూజీసీ పే స్కేలు అందించాలని డిమాండ్ చేశారు. ర్యాలీ కార్యక్రమంలో డాక్టర్ బైరి నిరంజన్, డాక్టర్ కరుణాకర్ రావు, డాక్టర్ ధర్మ తేజ, డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్ లోధ్, డాక్టర్ శివారెడ్డి, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# బగ్గుమన్న ఉస్మానియా

## రిజర్వేషన్ పెంపుకై విద్యార్థుల దీక్షాలు ప్రారంభం




సికింద్రాబాద్ (వాయిస్ టుడే):స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను 42 శాతం కు పెంచాలని డిమాండ్ చేస్తూ బీసీ జాక్ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీలో పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేపట్టారు. ఉస్మానియా యూనివర్సిటీ బిసి విద్యార్థుల జాక్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షను తెలంగాణ బీసీ జాబ్ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ప్రారంభించారు. ఈ దీక్షలలో మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జాక్ వైస్ చైర్మన్ నారగోని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ డా. ర్యాగ రిషి అరుణ్ కుమార్, గుజ్జ సత్యం, కె. సైదులు యాదవ్, జంపాల రాంబాబు యాదవ్, జంపాల రాజేష్, వెంకట్, వంశీ కృష్ణ, వంశీ, మధు, సతీష్, రాంబాబు, సిద్దు, రాజేందర్, పగిళ్ళ సతీష్, లింగయ్య యాదవ్, రాంగోపాల్ యాదవ్, నిఖిల్, లక్ష్మి ప్రసన్న, వాణి తదితరులు పాల్గొన్నారు.

– ఎన్నికలు జరిపే విషయం కాదు రిజర్వేషన్ల శాతం నిర్ణయించే అంశంపై కోర్టులో వాదనలు జరగాలి.

– జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు.

– స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు .

– గత నెల 18న జరిగిన బంద్ తో నైనా ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన సంస్థలు కళ్ళు తెరవాలని, బీసీల వాటా బీసీలకు ఇవ్వడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీసీలలో చైతన్యం వచ్చింది. పోరాట ప్రతిభ పెరిగింది. ఇప్పుడు సాధించకపోతే ఇంకా ఎప్పుడు సాధించమని హెచ్చరించారు.

–రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-D6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు.



## ఎంపీ వద్దిరాజు ఎన్నికల ప్రచారంపై బూత్ ఇంఛార్జీలతో సమీక్ష

### ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని దిశానిర్దేశం
### మాగంటి సునీత విజయమే లక్ష్యం

హైదరాబాద్ (వాయిస్ టుడే) నవంబర్ 4 :బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నేత, రాజ్యసభ సభ్యులు లివద్దిరాజు రవిచంద్రలి ఎన్నికల ప్రచారం పురోగతిపై మంగళవారం రాత్రి యూసఫ్‌గూడలోని పార్టీ ఎన్నికల కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. బూత్ ఇంఛార్జ్‌లతో కలిసి ప్రచార వేగం, ఓటర్లతో మమేకం, ప్రాంతాల వారీగా జరుగుతున్న కార్యకలాపాలపై ఆయన సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ ం "ప్రతి ఓటరిని వ్యక్తిగతంగా కలవాలి. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల విశ్వాసం మళ్లీ పొందడానికి మన కృషి కీలకం. కారు గుర్తు అభివృద్ధి, సంక్షేమంగా నిలవాలని, ప్రజలకు మన పాలన ఫలితాలు గుర్తు చేయాలి" అని పిలుపునిచ్చారు. అభ్యర్థి మాగంటి సునీత ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన వ్యక్తి అని, ఆమె విజయం సాధించడం ద్వారా నగర అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని ఆయన తెలిపారు. "ప్రజల మనసులు గెలుచుకునే శక్తి మన బృందంలో ఉంది. ప్రతి బూత్‌లో గెలుపు వాతావరణం సృష్టిద్దాం" అని రవిచంద్ర ఉత్సాహపరిచారు. ఆయన భవిష్యత్ ప్రణాళికలుగా యూసఫ్‌గూడ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో రోడ్లు, నీరు, విద్యుత్, గృహ నిర్మాణాలు, యువత ఉపాధి అవకాశాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధమై ఉన్నాయని వెల్లడించారు. ఎన్నికల అనంతరం బూత్ స్థాయి కార్యకర్తలతో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, పర్వతం సతీష్ పాల్గొన్నారు. బూత్ ఇంఛార్జీలలో సంతోష్ కుమార్, షబ్బీర్, తలారి వెంకటేష్, వేణుగోపాల్, భాగ్యలక్ష్మి, మహ్మద్ హసన్, రజిత, విమల, మంజుల, గీత తదితరులు హాజరుఅయ్యారు.

## అందరికి విద్య, ఉపాధి కొరకు డివైఎఫ్ఐ పోరాడుతుంది: ఏ విజయ్ కుమార్

సికింద్రాబాద్, నవంబర్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): అందరికి విద్య, ఉపాధి కొరకై డివైఎఫ్ఐ పోరాడుతుందనీ డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎ. విజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలలో భాగంగా హైదరాబాద్ జిల్లా నగర కార్యాలయం వద్ద మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎ. విజయ్ కుమార్ డివైఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాటం, త్యాగం, పురోభివృద్ధి లక్ష్యంగా దేశంలో యువత సమగ్ర అభివృద్ధికి డివైఎఫ్ఐ తోడ్పాటు నందించడానికి నవంబర్ 1,2,3 తేదీలలో పంజాబ్ రాష్ట్రం లుధియానా జిల్లాలో జరిగిన మొదటి మహాసభల్లో డివైఎఫ్ఐ ఏర్పడిందనీ చెప్పారు. అప్పటి నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందివ్వాలని, చదివిన ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ 46 ఏండ్లుగా పోరాటం చేస్తుందన్నారు. యువతలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను వెలికితీయడానికి డివైఎఫ్ఐ నిరంతరం ప్రయత్నం చేస్తుందన్నారు. అందుకే దేశవ్యాప్తంగా డివైఎఫ్ఐ విస్తరించిందనీ చెప్పారు చెప్పారు.

ఏ దేశం అభివృద్ధి కావాలన్నా యువత శక్తిని వినియోగించడం వల్లనే సాధ్యమవుతుందనీ చెప్పారు. దేశంలోని అనేక సమస్యలపై నిరంతరం పనిచేస్తుందనీ, కుల, మత ఉన్మాదాలను వ్యతిరేకిస్తుందనీ చెప్పారు. మతం పేరుతో జరిగే రాజకీయాలను గట్టిగా వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తుందనీ, దేశంలో పాలిస్తున్న ప్రభుత్వం యువతకి ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వకుండా మోసం చేయడాన్ని డివైఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. ప్రభుత్వాలు ఉపాధి చూపకుండా మత విభజన చేస్తున్నాయని, దీన్ని ప్రతి ఒక్క యువత వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జావీద్, జిల్లా నాయకులు రాజయ్య, సల్మాన్, రవి ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు రజనీకాంత్, ప్రశాంత్, అర్జున్, ప్రవీణ్ తదితరులు పాలొగొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ పాల్గొన్న ఎస్ఐ క్రాంతి కుమార్ పాటిల్



ఝరాసంగం నవంబర్ 4: ఝరాసంగం మండల కేంద్రమైనకక్కార్వాడ గ్రామంలో నిర్వహించిన యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఇంట్లో అయ్యప్ప స్వామి పడిపూజ.ఎస్ఐ క్రాంతి కుమార్ పాటిల్. మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## పిడుగుపాటుకు రైతు మృతి



పరకాల (వాయిస్ టుడే): మండలంలోని పోచారం గ్రామానికి చెందిన రైతు కూసం మహిపాల్ పిడుగు పాటుకు గురై మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహిపాల్ మంగళవారం ఉదయం తన ఎడ్ల బండి తో వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళాడు, మధ్యాహ్న సమయంలో భారీ ఉరుములతో కూడిన వర్షం మొదలవ్వడంతో ఎడ్ల బండి ని తీసే క్రమంలో ఆకస్మాతుగా పడిన పిడుగుపాటుకు మృత్యువాతపడ్డాడు. అదే విధంగా పిడుగుదాటికి ఒక ఎద్దు కూడా చనిపోయింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు.

## హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణం కోసం 2005 నుంచి కృషి చేస్తున్నాం : చేవెళ్ల ఎమ్మెల్యే



చేవెళ్ల, నవంబర్ 4(వాయిస్ టుడే) చేవెళ్ల ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ... చేవెళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందడం పలువురు గాయపడడం చాలా బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో కుటుంబాలకు, క్షతగాత్రులకు సానుభూతిని తెలిపారు. నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ జాతీయ ఉపాధి పథకం ప్రారంభం చేసేందుకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి వచ్చినప్పుడు వినతి పత్రం అందించినట్లు గుర్తు చేశారు.నాటి నుంచి నేటి వరకు ఈ రహదారి నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చేవెళ్లకి వచ్చినప్పుడు చేవెళ్ల జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రతి పాదాలను పెట్టినట్లు వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రోడ్డు నిర్మాణంకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర మంత్రులు భారత ప్రభుత్వం హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణానికి, నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

## సుమధుర సుమిత్ర గానలహరి



హైద్రాబాద్ (వాయిస్ టుడే): కొప్పరపు వెంకట్రావ్ కళాబందు (నటరాజ గాన కళా వేదిక) వనజ సంఘీ అరుణ మంజుల రాజేష్ జైశీల్ సినీ గీతాలను ఆలాపించారు. సుమిత్ర మోహన్ రావు ఈ వేడుక నిర్వహించారు సుమధుర సుమిత్ర గానలహరి సంస్థ త్యాగరాయ గానసభలో పాటల విభావరి -నిర్వహించారు. బీ ఎస్ ఎన్ ఎల్ ప్రసాద్ పాల్గొన్నారు.

## మురళీకృష్ణ హత్య కేసులో నిందితుల అరెస్టు





నాచారం (వాయిస్ టుడే):సెంట్రింగ్ కార్మికుడు మురళీకృష్ణ ను హత్య చేసిన ముగ్గురు నిందితులను నాచారం పోలీసులు అరెస్టు చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. నాచారం ఇన్స్పెక్టర్ కె. ధనుంజయ్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత రాత్రి నవంబర్ 3 న నాచారం ఐడిఏ ప్రాంతంలో నాచారం రాఘవేంద్ర నగర్ కు చెందిన మొహమ్మద్ జునైద్ ఏ జాఫర్( 18 ), నాచారం ఇందిరానగర్ కు చెందిన షేక్ సైఫుద్దీన్( 18), కార్తికేయ నగర్ కు చెందిన పొన్నా మణికంఠ( 21), ఓ మైనర్ బాలుడు(16) మృతుడు మురళీకృష్ణను ఎల్బీనగర్ నుంచి ఉప్పల్ వైపు మారుతి షిఫ్ట్ డిజైర్ కారులో తీసుకొచ్చారు. మార్గమధ్యంలో ఎన్జీఆర్ఐ వద్ద టిఫిన్ తీసుకుంటూ ఉండగా ఘర్షణ తలెత్తింది ఆ ఘర్షణ చివరికి మురళీకృష్ణ హత్య చేసే వరకు వెళ్ళింది. మృతుని ఐడిఏ ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో తీవ్రంగా దాడి చేసి హత్య చేశారు. అనంతరం హత్య చేసిన ప్రాంతాన్ని రక్తం మరకలు కనిపించకుండా బట్టలతో శుభ్రం చేసి పారవేసి వెళ్లారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు ఉదయం మౌలాలి ప్రాంతంలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. విచారణలో వారు నేరం అంగీకరించారు. అనంతరం రిమాండ్కు తరలించారు. కాగా మైనర్ బాలుడు పోలీసుల అదుపులో ఉన్నాడు. 24 గంటల్లో కేసును చేదించిన నాచారం పోలీసులను రాచకొండ పోలీసు కమిషనరేట్ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. నేరానికి ఉపయోగించిన వాహనం - స్విఫ్ట్ డిజైర్ కారణం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దారుణమైన నేరం. నాచారం పోలీసులు సత్వర విచారణ చేసి నిందితులను అరెస్టు చేసి కేసు ఛేదించిన నాచారం క్రైమ్ పోలీసులు సిబ్బంది రాహుల్, ఎలిజా, సత్య నారాయణ వెంకటేష్, స్వామినాథ్, రాములను ఇన్స్పెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# స్వామి వివేకానందుడి ఆశయాలను.. నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలి

## - యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...(వాయిస్ టుడే ప్రతినిధి ):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ యాదాద్రి-భువనగిరి ఆధ్వర్యం లో జిల్లా యువజన క్రీడోత్సవాల కార్యక్రమం మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఖిల్లా నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ ) భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ స్వామి వివేకానందుడి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు పోయి అన్ని రంగాలలో ప్రతిభ కనబరిచి దేశ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు కళాకారులను జిల్లా అడిషనల్ కల్లెక్టర్ భాస్కర్ రావు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశములో కీలక సంస్కరణలు, మార్పులకు వివేకానంద శ్రీకారం చుట్టారని, భారతీయుల్లో ఐక్యతను పెంచి,జాతీయ భావాన్ని తట్టి లేపారన్నారు. ఆయన భోదనలు,సందేశాలు అప్పట్లో యువతను సన్మార్గంలో నడిపించాయన్నారు. అందుకే ఆయన యూత్ ఐకాన్ అయ్యారని,నేటి యువత ఆయన ఆదర్శాలను ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గంలో నడవాలని కోరారు. హెరిటేజ్ అరఖేయాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఈ సవంత్సరం మనం స్వామి వివేకానంద జయంతిని జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకా నంద భారత దేశ ఔన్నత్యాని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారు. స్వామి వివేకా నంద పేరు చెప్పగానే 125 ఏళ్ల క్రితం చికాగో లో జరిగిన సర్వమత సమ్మెళ్లన సభలో అమెరికా దేశపు ప్రియ సహోదరులారా అంటూ ఆయన ప్రసంగం మొదలు పెట్టారు. యువత స్వామి వివేకా నంద ఆలోచనలు,ఆశయాలను ముందుకు తీసుకొని అభివృద్ధి సాధించాలని ఆమె అన్నారు. జిల్లా యువజన క్రీడల అదికారి కె.ధనంజనేయులు మాట్లాడుతూ స్వామి వివేకా నంద భారత దేశాని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్, లలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసినఖ్యాతి అతనికి ఉందన్నారు. భారత దేశం తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద అని,భారత దేశం లో రామకృష్ణ మటాన్ని స్థాపించి, దీని ద్వారా భారత యువత కు దిశ నిర్దేశం చేశాడని ఆయన అన్నారు. జిల్లాస్థాయిలో ఈదిగువ తెలిపిన సామూహిక,వ్యక్తిగత ప్రదర్శనలలో నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వ్యక్తిగత ప్రదర్శనలు:

1. వ్యాస రచన పోటీ: ( స్టోరీ రైటింగ్):
2. పోస్టర్ మేకింగ్: ( పెయింటింగ్ ):
3. ఉపన్యాసం పోటీ ( డిక్లేమో టేషన్ ) :
4. కవిత్వం పోటీ ( పోయెట్రీ )
5. జానపద నృత్యము ( ఫ్లోక్ డాన్స్ గ్రూప్ ):
6. జానపద గేయాలు: ( ఫ్లోక్ సాంగ్ గ్రూప్ )

పోటీలు జరిగాయి. జిల్లా యువజన క్రీడల అధికారి ధనంజనేయులు, హెరిటేజ్ అరఖేయాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి,సినిమా డాన్స్ కోరియో గ్రాఫర్ కపిల్ మాస్టర్,డాన్స్ మాస్టర్లు రమేష్ రాజ్,శ్రీనివాస్,గణేష్, విద్యార్థిని విద్యార్థులు, యువకులు కార్యాలయ సిబంది పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు,కళాకారులకు, సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ భాస్కరరావు ప్రధానోత్సవం చేశారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
బుధవారం, 5 నవంబరు 2025

# రైతు భరోసా పెండింగ్‌లో ఉన్న రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేయాలి

## ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

మాదుగుల పల్లి నవంబర్ 4 (వాయిస్ టుడే ): మాదుగులపల్లి మండలంలోని ఇంధుగుల గ్రామంలోని చల్లా సీతారాంరెడ్డి స్మారక భవనంలో మండల రైతు సంఘం 3వ మండల మహా సభ కుంచం వెంకన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలు తుఫాను వీటి కారణంగా రైతులు పండించిన దాన్యం ఒకవైపు ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో తడిసి మొలకెత్తుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల అకాల వర్షాలు అలాగే తుఫాన్ కారణంగా మండలంలోని పలు గ్రామాలలో పొలాలు కింద పడిపోవడం జరిగింది అలాగే నీట మునగటం జరిగింది ఇలాంటి రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకొని వారికి ఎకరానికి 30 వేల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు



సన్నధాన్యాన్ని పండించలేక దొడ్డు ధాన్యం పండించడం జరిగింది దానికి సంబంధించి కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేయడం జరిగింది కానీ సరైన పద్ధతుల్లో ధాన్యం ఖరీదు చేయలేని పరిస్థితి ఉన్నదని అన్నారు దీనివలన అకాల వర్షాలు వచ్చిన ఫలితంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్నటువంటి దాన్యం తడిసి మొలకెత్తిన పరిస్థితి ఉన్నది రాష్ట్ర ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని పేపర్లలో చెబుతున్నటువంటి పరిస్థితి కానీ కొనుగోలు కేంద్రాలలో ఉన్నటువంటి సిబ్బందికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు లేవని చెప్తున్నటువంటి పరిస్థితి కనిపిస్తున్నదని వివరించారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలి అని అన్నారు. తదుపరి రైతు సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగినది మండల రైతు సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కుంచం వెంకన్న దేవి రెడ్డి మల్లారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ , వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొంగర్ల వెంకటయ్య నగర కృష్ణయ్య మునగాల నారాయణరెడ్డి పండగ నాగయ్య మండల దుర్గయ్య మూలాల కృష్ణారెడ్డి ఊరుకొండ శీను తదితరులు పాల్గొన్నారు



## దళితులపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలి

గన్నవరం – ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో దళితులపై అగ్రవర్ణాల వారు చేసిన దాడికి నిరసనగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో మంగళవారం గన్నవరం లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్. అనిల్ మాట్లాడుతూ, దళితుల పంటభూమిలో పెత్తందారుల గొర్రెలు పడి పంటను నాశనం చేశాయి. దీన్ని ప్రతిఘటిస్తూ దళితులు ప్రశ్నించడంపై, అగ్రవర్ణాల వారు కర్రలు, కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసి గాయపరచిన విషయాన్ని బహిర్గతం చేశారు. బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, వారి ఎదుటే మరోసారి దాడి జరగడం మరియు ఈ సందర్భంలో పోలీసులు చోద్యం చూడడం అనేక అనుమానాలకు తావిస్తుంది అని విమర్శించారు. ఈ దుర్మార్గపు దాడిలో పాల్గొన్న పెత్తందారులపై ఎస్సీ–ఎస్టీ (అట్రాసిటీస్) చట్టం కింద కేసు నమోదు చేయాలని, దాడి సమయంలో చోద్యం చూస్తూ ఉన్న పోలీస్ సిబ్బందిపై కూడా క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు,మిరప నాగేశ్వరావు, కళ్ళం రాంబాబు, రైతు సంఘం నాయకులు సూరగాని సాంబశివరావు, కైలే ఏసుదాసు, సిఐటియు నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, బెజవాడ తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.



## చెకుముకి సైన్స్ సంబరాలు విద్యార్థులలో ప్రశ్నించే తత్వం పెంపే లక్ష్యం

(గన్నవరం) జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడిన 'చెకుముకి సైన్స్ సంబరాలు' గన్నవరం మరియు ఉంగుటూరు మండలాల స్థాయిలో గన్నవరంలోని స్రవంతి హైస్కూల్లో మంగళవారం జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి 17 టీమ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం జరిగింది. ప్రశ్నించే స్ఫూర్తి అవసరం ముఖ్య అతిథిగా పాల్గొన్న స్రవంతి హైస్కూల్ ప్రిన్సిపల్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, "విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలి. సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకోవడమే కాకుండా, రుజువు చేయబడిన విషయాలను మాత్రమే విశ్వసించే మనస్తత్వాన్ని అలవర్చుకోవాలి" అని విద్యార్థులను ప్రోత్సహించారు.

జనవిజ్ఞానవేదిక చెకుముకి జిల్లా కన్వీనర్ షేక్ ఇమామ్, "ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడంలో ఇలాంటి సైన్స్ సంబరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విజేతల వివరాలు: ప్రథమ స్థానం: జిల్లా పరిషత్ హైస్కూల్, ముస్తాబాద్, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉంగుటూరు, ద్వితీయ స్థానం: జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, గన్నవరం తృతీయ స్థానం: జిల్లా పరిషత్ హైస్కూల్, ముస్తాబాద్.

**"ప్రైవేటు పాఠశాలల విభాగం"**

ప్రథమ స్థానాలు స్రవంతి హైస్కూల్, గన్నవరం, జయరామా విజ్ఞాన విహార్ ఉంగుటూరు, ద్వితీయ స్థానం స్రవంతి హైస్కూల్ గన్నవరం, శ్రీ సాయి శ్రీనివాస హైస్కూల్ పెద్ద ఆవుటపల్లి, తృతీయ స్థానం: నవభారత్ హైస్కూల్, ముస్తాబాద్, శ్రీ సాయి శ్రీనివాస హైస్కూల్ పెద్ద ఆవుటపల్లి. ఈ కార్యక్రమంలో రెండు మండలాల్లోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన స్రవంతి హైస్కూల్ యాజమాన్యం నకు దన్యవాదాలు తెలియజేశారు.



## ముగ్గురు రోగుల వైద్య చికిత్సకు ఎల్ఓసిలు అందజేసిన యార్లగడ్డ

గన్నవరం : కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ముగ్గురు రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్వోసీలు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వాటిని రోగుల కుటుంబ సభ్యులకు అందజేశారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామానికి చెందిన చేవెళ్ల వెంకటరమణ కుమారుని వైద్య చికిత్సకు రూ.3.5 లక్షలు, బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన వెలగపల్లి స్వరూపకు రూ. 50వేలు, ఉంగుటూరు గ్రామానికి చెందిన దేవరకొండ లక్ష్మికి రూ. 2.50లక్షలు ఎమ్మెల్యే వెంకట్రావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని ( ఎల్.ఓ.సి )మంజూరు చేశారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎల్.వో.సిలను రోగుల కుటుంబ సభ్యులకు యార్లగడ్డ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లా ఆనంద్ కుమార్, నభిగాని కొండ, అద్దేపల్లి సాంబు, కొంగన రవి తదితరులు పాల్గొన్నారు.



## మొంథా తుఫాన్తో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ఎకరాకురూ40వేలునష్టపరి హారం అందించాలి**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య**

మాడ్గులపల్లి నవంబర్ 4( వాయిస్ టుడే): మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటపొలాలను మంగళవారం మండలంలోని ఇస్కాబావిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సంద ర్భంగా అయనమాట్లాడుతూఅకాలవర్షాలకారణం గా ఆరుగాలం శ్రమించి పంటలు సాగు చేసిన రైతు లకు అపార నష్టం వాటిల్లి భారీ ఎత్తునపంటనష్టం జరిగిందన్నారు.ఇంతజరిగినప్పటికీ ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు ఎవ్వరు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటనష్టం అంచనావేయకపోవడంశోచనీయమన్నారు.అకాల వర్షాల కారణంగా పంటల కు నష్టంవాటిల్లిన రైతులకు ఎకరాకురూ 40వేలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలుచేసి మద్దతుధరను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి గ్రామశాఖ అధ్యక్షుడు తంగేళ్ల సీతా రాంరెడ్డి,రైతులుమంచికంటి.అమృతరెడ్డి, కట్టా. ఆదిరెడ్డి,బిరెడ్డి.సైదిరెడ్డి,గోలిప్రభాకర్, వల్లపుదాసు అశోక్, గుర్రం జనార్దన్ రెడ్డి మందడి శేఖర్ రెడ్డి మంచికంటి కరుణార్ రెడ్డి వల్లపుదాసు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కంప్లైంట్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి..

**జిల్లా ఇన్ చార్జి ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత.**



వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 04బీ రాజన్న సిరిసిల్ల జిల్లాలో నవంబర్ 15న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ లో ప్రైవేట్ కంప్లైంట్ కేసులు, పాత కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఇన్ ఛార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షురాలు రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికర సంస్థ బి.పుష్పలత అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులతో స్పెషల్ లోక్ అదాలత్ పై సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా జడ్జి మాట్లాడుతూ.. ప్రజల మేలు కోసం పాత కేసుల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న చిన్న క్రిమినల్ కేసులు, ఇతర కంపౌండబుల్ కేసులను ఆధునిక పద్ధతుల్లో సమర్థవంతంగా పరిష్కరించేందుకు, ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని అన్నారు. కోర్టులపై కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, ప్రజలకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని గుర్తుచేశారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జె.శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## హైస్కూల్ విద్యార్థులకు ఐఐటి మద్రాస్ సర్టిఫికెట్స్



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 04 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మక ఐఐటి మద్రాస్ వారు హైస్కూల్ విద్యార్థులకు మొదటిసారిగా 8 వారాల సర్టిఫికెట్ కోర్సును ప్రవేశపెట్టగా.. అట్టి కోర్సులలో ప్రవేశం పొంది పరీక్షకు అర్హత సాధించి, అందులోనూ ఉత్తీర్ణత పొంది మంగళవారం సర్టిఫికెట్స్ అందుకున్నారు. ఐఐటి మద్రాసు వారు స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ ద్వారా వివిధ రకాల కోర్సుల ప్రవేశం కల్పించి ఆన్లైన్ విధానంలో కోర్సులు ప్రవేశపెట్టి లైవ్ క్లాసెస్, ప్రాజెక్టులు నిర్వహించి ఈ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. స్థానిక శివనగర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 12 మంది విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కోర్సులో చేరగా గైడ్ టీచర్ అండ్ అంబాసిడర్ పాతూరి మహేందర్ రెడ్డి గైడెన్స్ లో కోర్సు పూర్తి చేయడంతో మద్రాస్ వారు అందించిన ఉత్తీర్ణత పత్రాలను ప్రధానోపాధ్యాయులు మోతిలాల్ ఈరోజు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ పాకల శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలలో నాసిరకం కోడిగుడ్లు పిల్లల ప్రాణాలతో చెలగాటం

**కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి: పచ్చిమట్ల రవీందర్ గౌడ్**



వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 5 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో అంగన్వాడి కేంద్రాలలో కేంద్రాలలో పిల్లలకి పెట్టే కోడిగుడ్లు నాసిరకం మరియు కుళ్ళిపోయిన కోడిగుడ్లను పిల్లలకు పెడుతున్నారు పెడుతున్నారు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత అని ప్రజలు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు ఈ నాసిరకం కోడిగుడ్లను సరఫరా చేస్తున్న జిల్లా అంగన్వాడి కోడిగుడ్ల కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి. హుస్నాబాద్ పట్టణంలో అంగన్వాడీ కేంద్రాలకు జిల్లా అంగన్వాడి కోడిగుడ్ల కాంట్రాక్టర్ కుళ్లిపోయిన కోడిగుడ్లు పంపిణీ చేస్తూ నవజాతి శిశువులను, బాలింతలను, గర్భిణీ స్త్రీలను సరైన పౌష్టిక ఆహారం అందజేయక ఇబ్బందులు పెడుతున్నట్లు బాధితులు తెలియజేయడం జరిగింది. ఇట్టి విషయంలో ఇక్కడ ఇట్టి అంగన్వాడి కేంద్రాలకు సబ్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్న సదరు వ్యక్తిపై చట్టరీత్యా కేసు నమోదు చేయాలని మాత శిశు సంక్షేమ శాఖ (%జ ణ ్రా ా%)అధికారి జయప్రద హుస్నాబాద్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇట్టి నాసిరకం ఆహారంతో చిన్నపిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ఏదైనా జరిగితే ఎవరూ బాధ్యులని బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు సిడిపిఓ జయప్రద ని అడగటం జరిగింది. ఇట్టి నాసిరకం కోడి గుడ్లను పంపిణీ చేసిన సదర్ కాంట్రాక్టర్,సబ్ కాంట్రాక్టర్ మీద చర్యలు తీసుకోవాలని బిఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు అనంతస్వామి, %దీ ా ్రా% పార్టీ నాయకులు ఎలగందుల శంకర్, బాధితులు పోలోజు రాజేందర్ ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 04 : కళా ఉత్సవంలో భాగంగా 2025 –26 సంవత్సరంకు సంబంధించి రాజన్న సిరిసిల్ల జిల్లా లో జిల్లా స్థాయి పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకంపేట లో నిర్వహించారు. ఈ కళా ఉత్సవంలో 12 విభాగాలకు సంబంధించి అంశాలలో పోటీలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ప్రోగ్రాం ఇన్చార్జ్ గా పాముల దేవయ్య వ్యవహరించారు. అలాగే ఈ కార్యక్రమంలో జడ్జిలుగా గోనె బాల్ రెడ్డి, శంకరయ్య, సాన బాబు వ్యవహరించారు. కార్యక్రమం యొక్క వీడియో డాక్యుమెంటేషన్ సిఆర్పి రవి అందించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాముల దేవయ్య మాట్లాడుతూ.. ఆటపాటలలో భాగంగా డాన్స్ ప్రోగ్రాములు కానీ మిగతా ఎలాంటి అంశాలైన మనసుకి మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, జీవితంలో అభివృద్ధి చెందడానికి జీవితంలో ఎలాంటి ఒడిదుడుకులకు లోను కాకుండా ఉత్సాహాన్ని నింపుతాయని తెలియజేశారు. అనంతరం పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల నుండి విజేతలను



ప్రకటించారు. ప్రతి విభాగంలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనవలసి ఉంటుందని తెలియచేశారు. గాత్ర సంగీతంలో సిహెచ్ రక్షయ మోడల్ స్కూల్ మండపల్లి, వాయిద్య సంగీతంలో హరికృష్ణ టీజీఎమ్ఎస్ మండపల్లి, నృత్యం (శాస్త్రీయ) డి. శ్రీ మేధా శ్రీ చైతన్య టెక్నో స్కూల్, సిరిసిల్ల, థియేటర్ గ్రూప్లో శ్రీహిత్ టీజీఎమ్ఎస్ మండపల్లి కావేరి టీజీఎంఎస్ మండపల్లి, సోలో బి అక్షయ టి జే ఎం ఎస్ మండె పల్లి, ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ కే. ధనుష్ మండపల్లి, జానపద విభాగంలో %ఓజూస్త్రం% కొండాపూర్ విద్యార్థులు, విజేతలుగా నిలిచారు. ఈ నెల 6,7 తేదీలలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు.

# నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

## సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె హైమావతి



హుస్నాబాద్ ప్రతినిధి, నవంబర్ 5 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంగళవారం హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం ఆర్డీవో రామ్మూర్తి, డిఆర్డిఒ జయదేవ్ ఆర్య లతో కలిసి నిర్వహించారు. అంతకు ముందు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు అధికారులందరితో కలిసి కొత్త బట్టల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అర్ అండ్ బి శాఖ హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ నిర్మాణ పనుల్లో 90 శాతం చెట్లు తొలగింపు పూర్తి, ఎలక్ట్రిక్ లైన్ తొలగించడం అన్ని జాగ్రత్తలు తీసుకుని తొలగించాలని ఆదేశించారు. కోహెడ నుండి సముద్రాల రోడ్ బి టి రోడ్ పనులు 15 రోజులు పూర్తి చెయ్యాలి. హుస్నాబాద్ నుండి రామవరం రోడ్ అక్కన్న పెట నుండి కొత్తకొండ రోడ్ పనులు మరియు ఇతర భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చెయ్యాలని అర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖలో ఏం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ కింద నిర్మాణం చేపడుతున్న గ్రామపంచాయతీ భవనాలు హుస్నాబాద్ మండలం లో కూచనపల్లి, మడత అక్కన్న పెట మండలంలో గొల్లపల్లి, గౌరవెల్లి, చౌటపల్లి, గుబ్బాలి, కట్కూరు, రేగొండ, శ్రీరామ్ తండా, పంతులు తండా, కుందన్వానీ పల్లి, రామవరం, మల్చెరువు తండా కోహెడ మండలంలో ధర్మారం, వరికోలు, నకిరేకొమ్ముల, పరివేద, నారాయణపూర్ గ్రామాల్లో గ్రామపంచాయతీ భవన పనులు జరుగుతున్నట్లు డిసెంబర్ చివరకల్ల నిర్మాణం పూర్తి చెయ్యాలి. గాంధీ నగర్, పొట్లపల్లి, బల్లునాయక్ తండా, మహమ్మదాపూర్, మీర్జాపూర్, బంజేరుపల్లి, చౌటాకుంట తండా, పెద్ద తండా, దుబ్బ తండాబత్తుని వాణి పల్లి భూమి కొరత భూమి కొరత భూమి కొరత ఉందని గ్రామాల్లో పాత జీ పి భవనం వేరొక స్థలం గూర్చి ఇంజనీర్ గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. అంగన్వాడి భవనాలు, కాంపౌండ్ వాల్ లు జనవరి లోపు పూర్తి అయ్యేలా పని చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎస్ డి ఎఫ్ కింద చేపట్టిన పనులు, పి ఎచ్ సి, సబ్సెంటర్ భవన నిర్మాణాలు మరియు పి ఎచ్ సి, సబ్సెంటర్ మేజర్ మైనర్ రిపేర్లు పనులను యుద్ధప్రాతిపదకన పూర్తి చెయ్యాలి. మున్సిపల్ లో జంక్షన్ డెవలప్మెంట్, ఎల్లమ్మచెరువు వెళ్ళేందుకు రోడ్ నిర్మాణం మరియు సుందరీకరణ పనులు ఇతరత్ర పనులు నిర్ణిత కాలం లో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ ఉపకేంద్ర పనులు పురోగతిలో ఉన్నవి పూర్తి చెయ్యాలని పూర్తి అయిన వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ మండలాల్లో తాగు నీరు అందించే పనులు సైతం చేపట్టిన పనులు పూర్తి చెయ్యాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఆయిల్ ఫామ్ సాగులో వేగం పెంచాలని వరి కోతలు పూర్తి అవుతున్నాయి కావున ఇప్పుడే మంచి సమయం రైతులను కలిసి ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహించాలని అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు.



## బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి

### దాదాపు 30 అడుగుల దూరం వరకు వ్యక్తిని ఈడ్చి కెళ్లిన వాహనం

హుస్నాబాద్ ప్రతినిధి నవంబర్ : సిద్దిపేట జిల్లా: హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ఉదయం జరిగిన దుర్ఘటనలో వ్యక్తి దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే, పట్టణంలోని 10వ వార్డ్ జ్యోతినగర్‌కు చెందిన పోగుల యాదగిరి (వయసు 50 సంవత్సరాలు పైబడి) ప్రతిరోజు మాదిరిగానే తన ఇంటి నుండి హొటల్కు వెళ్తుండగా ఈరోజు ఉదయం సుమారు 7 గంటల సమయంలో ప్రభుత్వ దవాఖాన ఎదుట వెనుక నుండి బొలెరో వ్యాన్ అతివేగంగా వచ్చి ఆయన సైకిల్‌ను ఢీకొట్టి సుమారు 30 అడుగుల దూరం వరకు ఈడ్చి కెళ్ళింది. దీంతో యాదగిరి తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు వెంటనే స్పందించి ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం ఎంజీఎం ఆసుపత్రికి తరలించే మార్గంలోనే ఆయన మృతి చెందారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేశారు. యాదగిరి మరణంతో జ్యోతినగర్ ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది.



## గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేయండి

### కలెక్టర్ను కలిసిన చైర్మన్ వీరబాబు, కార్యదర్శి కరుణకుమారి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 4 : జిల్లా కేంద్ర గ్రంధాలయాభివృద్ధితో పాటు జిల్లాలో ఉన్న పలు గ్రంధాలయా అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ గ్రంథాలయ చైర్మన్ వీరబాబు మంగళవారం కలెక్టర్ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయంలో అనేక మౌలిక సదుపాయాల అవసరం ఉందని, అదే విధంగా జిల్లాలో ఉన్న పలు గ్రంథాలయాల అభివృద్ధికి స్థల సేకరణ అవసరం ఉందని అన్నారు. గ్రంథాలయాలను అభివృద్ధి పర్చడం ద్వారా అనేక మంది పోటీ పరీక్షలకు సిద్ధ వడే వారికి, పాఠకులకు ఉపయోగ కరంగా ఉంటుందని ఆ వినతి పత్రంలో కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, గ్రంథాలయాల మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కలెక్టర్ను కలిసి వారిలో అఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్‌బాల్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థుల ఎంపిక

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 04 వాయిస్ టుడే: జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బేస్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో జగిత్యాల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బేస్బాల్ పోటీలలో సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల సాయి గణేష్ పదవ తరగతి, ఎస్ సాత్విక్ తొమ్మిదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల ఏడు నుండి తొమ్మిదవ తేదీ వరకు మహారాష్ట్ర షిరిడి లో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ,సతీష్,మమత విద్యార్థులు పాల్గొన్నారు..



## గర్రెపల్లి మోడల్ స్కూల్‌ను సందర్శించిన వి. రమణ రావు

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్-04 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ ను మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఆఫీసర్ వి.రమణారావు సందర్శించారు. స్కూల్లో పిల్లల హాజరు శాతం, వివిధ రకాల రికార్డులను ప్రాక్టికల్ ల్యాబ్ లను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి బోధన విధానాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. గోల్డి బాల్బీర్ కౌర్ అధ్యాపకులు పాల్గొన్నారు.



## శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారికి ఘనంగా వీడ్కోలు పలికిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 04 : ప్రత్యేక విమానంలో శృంగేరి పీఠానికి బయల్దేరిన శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారికి ఘనంగా వీడ్కోలు పలికిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నల్లకుంట శంకర మఠం ధర్మాధికారులు,తెలంగాణ శృంగేరి పీఠం బాధ్యులు,అనంత విభూషిత శ్రీ దక్షిణామ్నాయ శ్రీ శారద శృంగేరి పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి సంపూర్ణ అనుగ్రహ ఆశీస్సులతో తత్కరకమల సంజాతులు జగద్గురువులు శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారు ధర్మవిజయ యాత్రలో భాగంగా 18 రోజులు తెలంగాణ లోని హైదరాబాద్ కొంపల్లి బాసర వేములవాడ అలాగే భాగ్యనగరంలో పలు క్షేత్రాలు సందర్శించి మంగళవారం ప్రత్యేక విమానంలో స్వామి వారు శృంగేరి పీఠం బయల్దేరుతున్న నేపథ్యంలో స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, నల్లకుంట శంకర మఠం ధర్మాధికారులు, తెలంగాణ శృంగేరి పీఠం బాధ్యులు రాధ కృష్ణ శర్మ,భక్తులతో కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు.

## వ్యక్తి అదృశ్యం



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా నవంబర్ 4 : (జడ్చర్ల) నవాబు పెట్ మండలం కాకర్లపాడ్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల ఆంజనేయులు తండ్రి బాలయ్య , వయస్సు 65 కులం పిచ్చకుంట్ల రిక్షా నడుపుతూ ఉండేవాడని ప్రతిరోజు మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి రిక్షా అద్దెకు తీసుకొని నడుపుతూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు ప్రతిరోజు వారిగానే గత 15 రోజుల క్రితం రిక్షా నడపడానికి వెళ్లి తిరిగి రాలేదని 15 రోజుల క్రితం నుండి ఇంటి నుండి బయలుదేరి తిరిగి రాలేదని ఆచూకీ లభించక బంధుమిత్రులను అడగ ఎవరు కూడా ఆయన ఆచూకీ కనిపించడం లేదని తెలుపగా భర్త ఆచూకీ మేరకు పోలీస్ స్టేషన్ భార్య పిచ్చకుంట్ల లక్ష్మమ్మ, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

## గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం



మాడుగుల పల్లి నవంబర్ 4 (వాయిస్ టుడే ) : మాడ్గులపల్లి మండల పశు వైద్యశాల ఆధ్వర్యంలో మండలంలోనిదాచారం గ్రామంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని పశు వైద్యాధికారి ఆర్ వినయ్ కుమార్ తెలిపారు. 80 పశువులకుగాను గాలి కుంటు టీకాలు వేయడం జరిగిందిఅని అన్నారు. ఈ కార్యక్రమునకు పశుపోశకులు, పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమునకు జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ జి వి రమేశ్ పాల్గోని పర్యవేక్షించి పాడి రైతులకు పలు సూచనలు చేసారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్, పశు వైద్య సిబ్బంది శ్రీలత, జయమ్మ, రాకేశ్ , వినోద్, గోపాలమిత్ర లు రవి, శోభన్ రెడ్డి, ఉపేందర్ , సూపెర్వైసర్ శ్రీనివాస్, రైతులు నాగయ్య, నవీన్, నరేశ్, వెంకట్ రెడ్డి , జెనక్స్ వెట్ ఫార్మా ప్రతినిధి పరమేష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. గాలి కుంటు నివారణ టీకాలు,పశు వైద్య శిభిరాలు మాడ్గులపల్లి మండలంలోని గ్రామాలల్లో ఈ నెల 15 వరకు కొనసాగుతుందని పాడి రైతులు,పశు పోషకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.

## గృహ ప్రవేశాలకు ఇందిరమ్మ ఇండ్లు రెడీ



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 04 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రాళ్ల పేట, అంకి రెడ్డి పల్లె, అంకుసా పూర్, కస్బే కట్కూర్,మండేపల్లి గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం ,ఈ నెల 6వ తేదీనా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించనున్నట్లు నాయకుల వెల్లడి తంగళ్లపల్లి మండల కేంద్రంలో నమూనా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ,నిరుపేదల స్వంతింటి కల సాకారం చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనంటూ మాట్లాడిన నాయకులు, గూడు లేని నిరుపేదలు ఎవ్వరు ఉండకూడదన్నదే ఇందిరమ్మ ప్రజా పాలన ఉద్దేశ్యమంటూ పేర్కొన్న నేతలు, కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

నాగార్జునసాగర్ నవంబర్ 4 వాయిస్ టుడే ప్రతినిధి: చలో హైదరాబాద్ పోస్టర్ను ఆవిష్కరించిన పెన్షనర్ల యూనియన్ నాయకులు, మంగళవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలో పెన్షనర్ల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెన్షనర్ల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 7న హైదరాబాద్ ఇందిరాపార్క్ లో నిర్వహించే పెన్షనర్ల ధర్నా ను విజయ వంతం చెయ్యాలని పట్టణ పెన్షనర్ల నాయకులు కోరారు,అనంతరం చలో హైదరాబాద్ లో భారీ నిరసన దీక్ష అనే పోస్టర్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా పెన్షనర్ల యూనియన్ నాయకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెన్షనర్లు ఈనెల 7న హైదరాబాదులో జరిగే ధర్నా లో అత్యధికంగా పాల్గొని మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి,కేశవరెడ్డి,ఇంద్రారెడ్డి,నారాయణరెడ్డి,సీతాకళ్యాణి,ఈశ్వరయ్య,సాంబశివరావు,బాలాంజీ,రవి,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటికి స్థిరమైన విద్యుత్ అందిస్తాం

### వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.

### విద్యుత్ శాఖ అధికారులతో పలు ప్రాంతాల పర్యటన.

### తుంగతుర్తి రవి పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.



వాయిస్ టుడే న్యూస్, నవంబర్ 04 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు ఎడతెరిపి లేకుండా ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం తగిన స్థలాన్ని గుర్తించే దిశగా, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పలు ప్రాంతాలను పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని రవి సూచించారు. రవి మాట్లాడుతూ, ప్రజల ఇబ్బందులు మాకు ముఖ్యమైనవని. విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రతి ఇంటికీ స్థిరమైన విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంతో ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు ప్రతిపాదనను ముందుకు తీసుకెళుతున్నాం. అలాగే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన విద్యుత్ అధికారులకు ఏఈ సత్యనారాయణ రెడ్డి కి వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఏఈ సత్యనారాయణ రెడ్డి, లైన్ మెన్ భాస్కర్, కాంట్రాక్టర్‌లు ,రాంగోపాల్ రావ్, శ్రీనివాస్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 4 (వాయిస్ టుడే): జిల్లాలోని పత్తి రైతులు తమ పంటను విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లులు సమ్మె ప్రారంభిస్తున్నారనే తెలియజేసిన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మార్కెటింగ్, సీసీఐ, పోలీస్ ఇతర శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిన్నింగ్ మిల్లుల సమ్మెతో రైతులందరూ ఇబ్బంది పడే అవకాశం ఉందని, మిల్లుల యజమానులు సమ్మెను విరమించుకోవాలని సూచించారు. సమ్మె కారణంగా, రైతులెవరికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ, సిసిఐ అధికారులను ఆమె ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు పక్కాగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ చంద్రయ్య, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సీసీఐ సీపీఓ రఘురామ్, అగ్నిమాపక శాఖ, రవాణా శాఖ అధికారులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవ ప్రారంభం



వేములవాడ, నవంబర్ 4 (వాయిస్ టుడే): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 14వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. ఆలయ ఈవో రమాదేవి భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేయడం జరిగినది. ఈఈ రాజేష్, ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ఏఈ రామకృష్ణ, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ,సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ సాయి , చింతపంటి కమలాకర్, ఆలయ అర్చకులు వేద పండితులు ఉద్యోగులు ఉన్నారు.

## రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సుగుణ



వేములవాడ నవంబర్ 4 (వాయిస్ టుడే): వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ దంపతులు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేముల స్వరూప గార్లకు దగ్గరుండి దర్శనం చెపించిన పట్టణ మహిళ కాంగ్రెస్ తోట లహరి, అనంతరం మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల వల్ల తెలంగాణ మహిళా సోదరీమణులు చాలా ఆనందంగా ఉన్నారని రానున్న జూబ్లీ హిల్స్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని మహిళా మణుల సపోర్టుతో భారీ మెజారిటీతో గెలుపొందుతారని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు ఆమె వెంట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప, వేములవాడ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటలహరి తదితరులు పాల్గొన్నారు.



## బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 04 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ దర్శించుకున్న భక్తులు, మంగళవారం బద్ది పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించుకొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి అధిక సంఖ్యలో చేరుకున్న భక్తులు అమ్మవారికి ఇష్టమైన బోనాల నైవేద్యాలతో పాటు పసుపు కుంకుమలు సమర్పించి, అందరినీ చల్లంగా చూడాలని వేడుకున్నారు.




## గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,నవంబర్ 04 (వాయిస్ టుడే):ఈనెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీకిరణ్,నగర పాలిక కమిషనర్ ప్రపుల్ దేశాయ్, పోలీసు,వైద్య, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కార్యక్రమాలకు సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు.విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మెడికల్ టీం,108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని,డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్అండ్ బీ అధికారులు చూడాలని, తాగునీరు,శానిటేషన్,ఫాగింగ్ వంటి ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసే స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు.యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో భద్రత ఉంటుందని,ఐడెంటిటీ కార్డులు ఉన్నవారిని మాత్రమే లోనికి అనుమతి ఇస్తామని, గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు.గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే వారి పేర్ల జాబితాను ముందే సమర్పించాలన్నారు.యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 7న ఉదయం శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా గవర్నర్ పాల్గొంటారన్నారు.ఉదయం 10 గంటల వరకు చేరుకుంటారన్నారు.మరో అతిథి ప్రొఫెసర్ బీ.జే రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు గోల్డ్ మెడల్,పీహెచ్ డీ పట్టాలు ప్రదానం చేస్తారన్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటుందన్నారు.పలు కార్యక్రమాల అనంతరం సెమినార్ హాల్ ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు,ఆర్డీవో మహేశ్వర్,డిసిపి వెంకటరామిరెడ్డి,ఏసీపీలు పోలీసు అధికారులు, వైద్య, విద్య,రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## పోక్సో చట్టం అమలులో పాఠశాలల పాత్ర కీలకం

**జువైనల్ జస్టిస్ బోర్డు,సైబర్ క్రైమ్‌లపై ప్రత్యేక దిశానిర్దేశం**

**న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేష్**

కరీంనగర్,నవంబర్ 04 (వాయిస్ టుడే):పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించే పోక్సో చట్టం మరియు ఇతర కీలక చట్టాల గురించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేష్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై దిశానిర్దేశం చేశారు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా యంత్రాంగం సంయుక్తంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయ సహకారంతో ఫోక్సో మరియు ఇతర చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాఠశాలల్లో విద్యార్థులకు భద్రత, భరోసా కల్పించాల్సిన నైతిక, చట్టపరమైన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ చట్టాల అమలు తీరుపై ప్రధానోపాధ్యాయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన జడ్జి వెంకటేష్,పిల్లల రక్షణకు సంబంధించిన ప్రతి అంశంలోనూ పాఠశాలలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఉద్ఘాటించారు.లైంగిక వేధింపుల ఫిర్యాదులు వచ్చినప్పుడు పాటించాల్సిన విధివిధానాలు,బాధితులకు తక్షణ న్యాయ సహాయం అందించే ప్రక్రియ,ఫిర్యాదుల గోప్యతను కాపాడటం వంటి కీలక అంశాలపై ఆయన సమగ్రంగా అవగాహన కల్పించారు.అంతేకాకుండా, జువైనల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం-2015 గురించి ప్రస్తావించి,చట్టంతో సంఘర్షణకు గురైన పిల్లల (నేరాలు చేసిన పిల్లలు) విచారణలో జువైనల్ జస్టిస్ బోర్డు పాత్ర చాలా ముఖ్యమైనదని తెలిపారు. పోక్సో కేసులలో నేరానికి పాల్పడిన వ్యక్తి 18 ఏళ్లలోపు వారైతే, వారిని పిల్లల స్నేహపూర్వక వాతావరణంలో విచారించే విషయంలో జువైనల్ జస్టిస్ బోర్డ్ పాఠశాలలు తప్పనిసరిగా సహకరించాలని సూచించారు. నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న నేరాల దృష్ట్యా, సైబర్ క్రైమ్ నియంత్రణలో పాఠశాలల బాధ్యతను కూడా జడ్జి వెంకటేష్ ప్రత్యేకంగా నొక్కి చెప్పారు.విద్యార్థులకు సోషల్ మీడియా,ఆన్‌లైన్ గేమ్‌ల వినియోగంలో ఎదురయ్యే సైబర్ బెదిరింపులు లైంగిక వేధింపులు,నకిలీ ప్రొఫైల్ మోసాల వంటి వాటిపై క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు,పాస్‌వర్డ్‌లు అపరిచితులతో పంచుకోకుండా ఉండేలా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని కోరారు.

## రేణికుంట బస్సు బాధితులకు జాగృతి పరామర్శ



తిమ్మాపూర్, నవంబర్ 04 (వాయిస్ టుడే):తెల్లవారుజామున జరిగిన తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో దాదాపు 15 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడి ఈరోజు ప్రభుత్వ హాస్పిటల్ చికిత్స పొందుతున్న క్షేతగాత్రులను జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ లో పరమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిసి బస్సుల ప్రమాదాలతో ఈ మధ్యకాలంలో చాలా మంది తమ ప్రాణాల కోల్పోతున్నారని,చాలా మంది గాయపడి ఇబ్బందులు పడుతున్నారు. ఇలా కుటుంబంలో నుండి ఒక వ్యక్తి దూరం అయితే అ కుటుంబ పరిస్థితి రోడ్డుమీద పడే పరిస్థితి పడుతుందని అన్నారు. ప్రభుత్వం కూడ ఆర్టీసి బస్సులు నడిపే డ్రైవర్ల మీద ఒత్తిడి పెట్టి అదనపు డ్యూటీ వేస్తూ టార్గెట్ పెట్టి బస్సులు నడిపించడం వలనే ఇలాంటి జరుగుతున్నాయని అన్నారు.రవాణ శాఖ మంత్రి కరీంనగర్ జిల్లా నుండే ఉన్నారు కనుక గాయపడిన వారందరిని అనుకోవాలని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, జిల్లా నాయకులు చంటి శ్రీనివాస్, కుతాడి శ్రీనివాస్,గాల్లపల్లి రత్నాకర్, హస్నాబాద్ రాజ్ కుమార్, కొత్తురి రఘు, దుర్శెట్టి లక్ష్మణ్, హుస్సేన్ ఉన్నారు.

## జమ్మికుంటలో కల కలం రేపిన విద్యార్థుల ఆత్మహత్యాయత్నం

జమ్మికుంట నవంబర్ 4 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన జమ్మికుంట పట్టణంలో కలకలం రేకెత్తించింది. జమ్మికుంట పట్టణంలోని ఎస్వీ పాఠశాల విద్యార్థులు హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్నారని అయితే విద్యార్థులు హాస్టల్ నుండి బయటికి వెళ్లి ధూమపానం సేవిస్తున్నారని సమాచారంతో సోమవారం ఉపాధ్యాయులు, రామ్ చరణ్ మరియు చరణ్ లను మందలించి వారి తల్లిదండ్రులు తీసుకురావాలని చెప్పారు. దీంతో భయపడిన విద్యార్థులు సోమవారం రాత్రి 12 గంటలకు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న స్కూల్ యాజమాన్యం హుటాహుటిన పట్టణంలోని సంజీవని హాస్పిటల్ కు తరలించి విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారని సమాచారం. యాజమాన్యం నిర్లక్ష్యం వలన విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని విద్యార్థి సంఘాలు పాఠశాల ముందు బైఠాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న పట్టణ సి ఐ ఆసుపత్రికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం పరిశీలించిన మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న- సదానందం



జమ్మికుంట నవంబర్ 1 (వాయిస్ టుడే): జమ్మికుంట మార్కెట్ యార్డులో ఇటీవల కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యమును పరిశీలించి తక్షణమే ధాన్యం కొనుగోలు చేసి మిల్లుకు పంపాలని, తేమ పేరుతో ధాన్యం తూకం నుండి ఎలాంటి కోతలు చేయకుండా చూసుకోవాలని జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి మరియు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం రోజున మార్కెట్ యార్డులో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, రైతులెవరు చింత పడద్దని, రైతులు పండించిన పంటలో చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా కల్పించారు. అంతేకాక రైతులను ఎవరైనా ఇబ్బందుల గురి చేసినట్లయితే మార్కెటింగ్ పాలకవర్గం దృష్టికి తీసుకురావాలని, వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కమిటీ సభ్యులు గడ్డం దీక్షిత్, కే శ్రీపతి రెడ్డి, శ్రీ సూర్య మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఆతికం రాజశేఖర్ గౌడ్ కుటుంబానికి పరామర్శ



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 4: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ గారి తండ్రి అతికం రాములు గౌడ్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని కరీంనగర్ లోని సీతారాంపూర్ లో గల స్వగృహంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాపూరావు పరామర్శించి వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.



## ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి సేవలు

**ఒకే శస్త్రచికిత్సలో కణితి తొలగింపు, సురక్షిత ప్రసవం**

**ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం రెట్టింపు.. వైద్య సిబ్బందికి తల్లిదండ్రుల సన్మానం**

హుజురాబాద్ నవంబర్ 4 (వాయిస్ టుడే) : జమ్మికుంట మండలం, మడిపల్లి గ్రామానికి చెందిన బోగ భిక్షపతి - కరుణ దంపతుల కుమార్తె ప్రవళిక, అక్టోబర్ 30, 2025 గురువారం రోజున, హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఇది ప్రవళిక కు రెండవ కాన్పు కావడం విశేషం. ఆమె మొదటి ప్రసవం కూడా ఇదే ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగింది. అయితే, రెండవ గర్భధారణ సమయంలో, ప్రవళిక గర్భాశయంలో కణితి పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రి పై ఉన్న అపార నమ్మకంతో, ప్రవళిక కుటుంబసభ్యులు ఇక్కడే చికిత్సకు మొగ్గు చూపారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అత్యంత నైపుణ్యంతో, ఒకే శస్త్రచికిత్సలో కణితి తొలగింపు మరియు ప్రసవం రెండింటినీ విజయవంతంగా నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో, గర్భాశయాన్ని తొలగించకుండానే కణితిని తొలగించి, ప్రవళిక పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు, క్లిష్టమైన చికిత్సలు కూడా సురక్షితమైనవి, నమ్మకమైనవని మరోసారి రుజువైందని ప్రవళిక భర్త మంతెన ప్రవీణ్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిపై తమకున్న నమ్మకం రెట్టింపు కావడంతో, ఆయన మంగళవారం రోజున ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించి, స్వీట్లు పంచి కృతజ్ఞతలు తెలియజేశారు.



## విద్యార్థుల ద్రోహి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్**

కరీంనగర్,నవంబర్ 04(వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మంకమ్మతోటలోని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటి ముట్టడి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల ద్రోహి మంత్రి పొన్న ప్రభాకర్ వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలి,విద్యార్థులకు రావలసిన రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినాత్మకంగా చర్యలు చేపట్టడం విద్యార్థులను అణచివేయడం చేస్తున్న విద్యార్థుల ద్రోహి పొన్నం ప్రభాకర్ తన పదవికి రాజీనామా చేసి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పైన కపట ప్రేమ నటిస్తూ కేవలం హంగులు ఆర్భాటాలకే రాష్ట్ర ప్రభుత్వం పరిమితమవుతూ విద్యార్థులను పట్టించుకోకుండా రాష్ట్రవ్యాప్తంగా 8600 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్న విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేవరకు పోరాటాలతో ముందుకు కొనసాగుతామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.ఒకవైపు ప్రవేట్ కళాశాలలు రియంబర్స్మెంట్ కొరకు బంద్ నిర్వహిస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలను బ్లాక్ మెయిల్ చేయిస్తూ విజిలెన్స్ దాడులు నిర్వహిస్తూ ప్రైవేట్ కళాశాలలను వేధిస్తున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందని వారు తెలియజేశారు. కనీసం విడుదల చేయవలసిన స్కాలర్షిప్ ఫీజు రేయింబర్స్మెంట్ ని విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వ చేస్తుందని వారు ఆరోపించారు.ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులకు కళాశాలలో సర్టిఫికెట్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందని విద్యా వ్యవస్థని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అణిచివేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సోయి తెచ్చుకొని విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ప్రవేట్ యజమాన్యాలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైన ఉందని అన్నారు.విడుదల చేయని యెడల స్థానిక మంత్రులను,ఎమ్మెల్యేలను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్,జిల్లా ఉపాధ్యక్షులు అసెంబ్లీ వినయ్ సాగర్, దుర్గం భోగేష్,జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్,గన్నారపు రాకేష్, సందేశ్,నాయకులు సన్నీత్, సంతోష్, హరీష్,రాకేష్,మొలుగురి నరేష్, అజయ్ పాల్గొన్నారు.